ధర్మఘంటి
జాతీయ తెలుగు దినపత్రిక
TELTEL/2012/47103

నల్లగొండ | సంపుటి : 12 | సంచిక : 268 | ఎడిటర్ : మేడే శాంతికుమార్ | గురువారం 25 డిసెంబర్ 2025 | పేజీలు : 8 | వెల : 1

Circulated by: Nalgonda, Hyderabad, Warangal, Ranga Reddy, Medak, Khammam, Adilabad, Nizamabad, Mahabub Nagar, Karimnagar

### బలహీన రూపాయి ప్రభావం.. ధరలు పెంచిన మెర్సిడెస్ బెంజ్

దేశంలోని ప్రీమియం విదేశీ కార్ల తయారీ కంపెనీలు వరుసగా ధరల పెంపును ప్రకటిస్తున్నాయి. ఇటీవలే బీఎండబ్ల్యూ పెంపు నిర్ణయం తీసుకోగా, మరో లగ్జరీ కార్ల తయారీ కంపెనీ మెర్సిడెస్ బెంజ్ కూడా తమ కార్ల ధరలు పెంచుతున్నామని స్పష్టం చేసింది. ఇటీవలి పరిణామాల మధ్య యూరోతో పోలిస్తే భారత కరెన్సీ రూపాయి మారకం విలువ క్షీణించడం

### వచ్చే ఐదేళ్లలో టాటా మోటార్స్ నుంచి 5 ఈవీలు

ప్రముఖ దేశీయ వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ ఎలక్ట్రిక్ వాహనాల(ఈవీ) విభాగంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈవీ విభాగాన్ని మరింత విస్తరించాలని భావిస్తున్నట్టు తాజాగా ఓ ప్రకటనలో తెలిపింది. దీనికోసం 2030 నాటికి కొత్తగా ఐదు ఈవీ మోడళ్లను మార్కెట్లోకి తీసుకొచ్చే ప్రణాళిక సిద్ధంగా ఉందని తెలిపింది. వీటిలో ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ప్రీమియం అవిన్య మోడల్ కూడా ఉంది.

# మళ్లీ అధికారంలోకి కేసీఆర్‌ను రానివ్వం

**కొడంగల్ బిడ్డగా ఇదే గడ్డ మీది నుంచి చెబుతున్నానని సవాల్**

**బీఆర్ఎస్ గతం కాంగ్రెస్ భవిష్యత్తు అన్న రేవంత్ రెడ్డి**



- నేను రాజకీయాల్లో ఉన్నంత వరకు కల్వకుంట్ల కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వను.. ఇదే నా శపథం
- కేసీఆర్ నన్ను జైలుకు పంపించి నా కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టాడని వ్యాఖ్య
- 2029 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 80కి పైగా సీట్లు సాధిస్తుంది
- నియోజకవర్గాల పునర్విభజన జరిగి 153 అయితే 100కు పైగా స్థానాలు గెలుస్తాం
- పదేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు

**నారాయణపేట్**

పదేళ్లలో పాలమూరు ప్రజలు నిర్లక్ష్యానికి గురయ్యారని.. ఇక్కడి నుంచి ఎంపీగా నెగ్గి కూడా కేసీఆర్ ఈ ప్రాంతాన్ని ఎండబెట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం సాయంత్రం కోస్గిలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్‌తో పాటు బీఆర్ఎస్ కీలక నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నూతనంగా ఎన్నికైన సర్పంచు,ఉప సర్పంచు, వార్డుసభ్యులు ప్రజల ఆశలను వమ్ముచేయకుండా పని చేయాలి. గాందీ కలలు గన్నట్టు గ్రామాల అభివృద్ధే దేశ అభివృద్ధికి చిహ్నం. కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు స్దానికంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. ఎన్నికలు పూర్తి అయ్యాయి ఇక రాజకీయాలు వద్దు అభివృద్ధి ధ్యేయంగా పార్టీలకు అతీతంగా పని చేయాలి. చిన్నచిన్న విభేదాలు ఉంటే పక్కన పెట్టాలి గ్రామల్లో కక్షలు పెంచుకోవద్దు. నాకు వచ్చిన ఈ అవకాశం మీ అభివృద్ధికే.. రాష్ట్రం లోని 12706 గ్రామపంచాయితీలకు స్పెషల్ దెవలప్ మెంట్ ఫండ్ కింద నిదులు ఇస్తాం. చిన్న పంచాయితీలకు - మిగతా 3లో



### భాజపా విధానాలతో చిరు వ్యాపారులకు దెబ్బ

- దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో దోహదపడిన సమాజం.. నేడు ఇలా నిరాశలో కూరుకుపోవడం ఓ హెచ్చరిక లాంటిది
- గుత్తాధిపత్య సంస్థలకు స్వేచ్ఛనిచ్చి.. చిన్న, మధ్యతరహా వ్యాపారులపై అధికారం, జీఎస్టీ వంటి విధానాలతో ప్రభుత్వం భారం మోపుతోంది
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



### మూడు రోజుల్లోనే అలర్జీ వచ్చింది

- నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు
- 40 శాతం కాలుష్యానికి కారణం రవాణారంగమే
- శిలాజ ఇంధనాల వాడకాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఉంది
- శిలాజ ఇంధనాలు పరిమితంగా ఉన్నాయి.

# బీఆర్ఎస్ దెబ్బకు రేవంత్‌రెడ్డి ఎన్నికలంటేనే వణుకుతున్నడు

**బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు**

- కారు గుర్తు లేని సర్పంచ్ ఎన్నికల్లోనే 4 వేల స్థానాల్లో గెలిచాం
- ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలంటే రేవంత్ రెడ్డికి వణుకు
- పంచాయతీ ఎన్నికల్లో కూడా ముఖ్యమంత్రి ప్రచారం చేశారు
- 90 శాతం వరకు గెలవాల్సిన అధికార పార్టీ 64 శాతమే గెలిచింది



**నర్సాపూర్**

గుర్తు లేని సర్పంచ్ ఎన్నికల్లోనే 4 వేలకు పైగా స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించిందని, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెడితే ప్రజలు బీఆర్ఎస్‌కే పట్టం కడతారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రజలు కారు గుర్తుకు ఓటేస్తారనే భయం కాంగ్రెస్ పార్టీని పట్టుకుందని అన్నారు. ఎన్నికలు పెట్టాలంటేనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గజగజ వణుకుతున్నారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డికి దమ్మూంటే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని సవాల్ విసిరారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ దెబ్బకు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలంటేనే గడగడ వణుకుతున్నడని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన నర్సపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌ల సన్మాన - మిగతా 3లో

### 'మహా' సంచలనం.. 20 ఏళ్లకు కలసిన 'ఠాక్రేలు'



- ఇద్దరు సోదరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి కనిపించడంతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం
- ఈ సభలో ఉద్ధవ్ ఠాక్రే భావోద్వేగంతో మాట్లాడారు
- ముంబై మహానగర పాలక సంస్థ (బీఎంసీ)తో పాటు ఇతర కార్పొరేషన్లపై కాషాయ జెండా ఎగరాలంటే ఈ కలయిక అనివార్యం

### రెండు కొత్త విమానయాన సంస్థలకు అనుమతి



- త్వరలో అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్ సేవలు
- ఉత్తరప్రదేశ్ కేంద్రంగా శంఖ్ ఎయిర్ కార్యకలాపాలు నిర్వహించనున్నది
- అల్ హింద్ ఎయిర్‌ను కేరళకు చెందిన అల్ హింద్ గ్రూప్ ప్రమోట్ చేస్తున్నది.
- మరోవైపు ప్రాంతీయ విమానయాన సంస్థ ఫ్లై బిగ్ అక్టోబర్‌లో విమాన సేవలను నిలిపివేసింది.
- ప్రస్తుతం తొమ్మిది దేశీయ విమానయాన సంస్థలు పనిచేస్తున్నాయి



# ఆకాశమే హద్దు

- ఇస్రో 'బాహుబలి' ఘనవిజయం!
- అంతరిక్షం నుంచే నేరుగా 5జీ!
- నింగిలోకి అతిపెద్ద కమ్యూనికేషన్ శాటిలైట్
- అంతరిక్షం నుంచి నేరుగా మొబైల్‌కు ఇంటర్నెట్
- ఢీకొనే ముప్పు తప్పించేందుకు 90 సెకన్ల పాటు నిలిపివేత
- తర్వాత విజయవంతంగా ప్రయోగం




# కొత్త సర్పంచ్‌లకు తీపి కబురు

- గ్రామాలకు ప్రత్యేకంగా రూ.10లక్షలు
- సర్పంచ్‌లకు నేరుగా ప్రత్యేక అభివృద్ధి నిధులు ఇస్తామన్న సీఎం రేవంత్
- పెద్ద గ్రామాలకు రూ.10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ.5 లక్షలు ప్రకటన
- అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని హామీ
- పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి

# 'జీరో' పాఠశాలలు తాత్కాలికంగా మూసివేత

- ఈసారి 1,400కు పైగా బడులను యూడైస్ లెక్కల్లో చూపరు
- పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం
- విద్యార్థులు లేని 'జీరో' పాఠశాలలపై తెలంగాణ కీలక నిర్ణయం
- ఈ పాఠశాలలను తాత్కాలికంగా మూసివేయనున్న పాఠశాల విద్యాశాఖ
- ఒక్క విద్యార్థి లేని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ స్థానంలో తెలంగాణ
- 1,441 పాఠశాలలను తాత్కాలికంగా మూసివేసిన విద్యా శాఖ
- ఆయా ప్రాంతాల్లో తల్లిదండ్రులు కోరితే తెరవడానికి సిద్ధమన్న విద్యాశాఖ




**హైదరాబాద్**

రాష్ట్రంలో విద్యార్థులు ఒక్కరూ లేని 'జీరో' ప్రభుత్వ పాఠశాలలను తాత్కాలికంగా మూసివేయనున్నారు. వాటిని ఈ విద్యా సంవత్సరం(2025-26) నుంచి ఏకీకృత జిల్లా పాఠశాల విద్యా సమాచారం(యూడైస్) గణాంకాల్లో చూపించరు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఒక్క విద్యార్థి కూడా లేని ప్రభుత్వ పాఠశాలల్లో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచింది. 2024-25 విద్యా సంవత్సరం లెక్కల ప్రకారం రాష్ట్రంలో 2,245 జీరో పాఠశాలలున్నాయి. పాఠశాల విద్యాశాఖ - మిగతా 3లో

సంపాదకీయం

# సంక్షేమ రథం.. అభివృద్ధి పథం

అభివృద్ధి, సంక్షేమం అనే మాటలను రోజూ నేతల నోట మనం వింటున్నాం. అలాగే, ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయనో లేక సంక్షేమం పేరుతో ఖజానాను గుల్లచేసి, అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నాయనే వాదనలూ మన చెవినపడుతూనే ఉంటాయి. అయితే, సంక్షేమం, అభివృద్ధి అనేవి రెండు వేర్వేరు అంశాలు. ఇవి ఒకదానితో ఒకటి పోటీపడే అంశాలు కావు. అవి పరస్పరాధారితాలు. సంపూరకాలు. సంక్షేమం అనేది కాలక్రమంలో అభివృద్ధికి దారితీస్తుంది. ప్రజల ఆర్థిక పరిస్థితిని, జీవన ప్రమాణాలను తర్వాతి స్థాయికి తీసుకుపోతుంది.సరైనదిశగా దీనిని అమలు చేస్తే, కాలక్రమంలో ఇక.. సంక్షేమ కార్యక్రమాలతో పనిలేని సమాజం ఏర్పడుతుంది. తొలిదశలో ప్రాథమిక అవసరాలైన కూడు, గూడు, గుడ్డ వంటివి సమకూర్చటం, తర్వాతి దశలో విద్య, వైద్య సౌకర్యాలు అందించడం ద్వారా పౌరుల ఆర్థిక, సామాజిక స్థితి దిగజారకుండా చూస్తూనే, కొంతకాలానికి వాటిని మెరుగుపడేలా చేయటమే సంక్షేమం అసలైన అర్థం. పౌరులకు కనీస అవసరాలు, విద్య, వైద్యంతో బాటు తగిన ఉపాధి, కనీస విరామం, వినోదాలను అందిస్తే వచ్చే సానుకూల ప్రగతినే ఆర్థికవేత్తలు.. అభివృద్ధి అంటున్నారు. అభివృద్ధి, సంక్షేమం మధ్య సమతుల్యతను పాటిస్తూ ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవటమే ఇప్పుడు వాటికి పెద్ద కసరత్తుగా మారుతోంది. మనదేశంలో కొన్ని పార్టీలు రాజకీయ లబ్ధి కోసం కొన్ని అనవసర పథకాలను అమలు చేస్తున్నాయి. ముఖ్యంగా అధికార పార్టీలు ఎన్నికల వేళ.. ఓట్ల కోసం హడావుడిగా ఆయా పథకాలను అమలు చేసిన ఘటనలు గతంలో, వర్తమానంలోనూ చాలానే ఉన్నాయి. ఓటర్లను ఏమార్చుతూ, ఓట్లు రాల్చుకునేందుకు ఆయా పార్టీలు ప్రజలు పన్నులుగా కట్టిన డబ్బును స్వలాభం కోసం పథకాలకు వెచ్చించటం ఖచ్చితంగా అభ్యంతరకరమే. వాటిని ఉచితాలు అనటంలో తప్పులేదు. కానీ, ఒక నిర్దిష్టమైన సామాజిక, ఆర్థిక ప్రగతిని సమాజంలో తీసుకొచ్చేందుకు, నిపుణులతో చర్చించి, ఒక స్పష్టతతో, పథకాల లక్ష్యాలను ముందుగా నిర్దేశించుకుని, ఎన్నికలకు ముందే తమ పథకం లక్ష్యం, దానిని అమలుచేసే మార్గం గురించి నిర్దిష్టంగా ప్రజలకు ముందే చెబితే వాటిని ఉచిత పథకాలు అనలేము. పైగా, మన రాజ్యాంగం పౌరులకు సంక్షేమ రాజ్యమనే హామీనిచ్చింది. మన రాజ్యాంగంలోని 14వ అధికరణ సమానత్వపు హక్కును ప్రతిపాదించగా, 38వ అధికరణ పౌరులందరికీ సమాన అవకాశాలను ఇచ్చేలా పూచీపడింది. మన దేశంలోని ఆర్థిక అసమానతల గురించి, వాటికి గల చారిత్రక, ఆర్థిక, సామాజిక నేపథ్యాల గురించి, ఈ అసమానతలను సరిదిద్దటానికి రాజ్యం.. ఏ విధంగా సంక్షేమంపై దృష్టిపెట్టాలనే అంశాలను నోబెల్ పురస్కార గ్రహీత అమర్త్యసేన్ తన 'అన్సర్టెన్ గ్లోరీ: ఇండియా అండ్ ఇట్స్ కాంట్రడిక్షన్స్'అనే పుస్తకంలో వివరంగా రాశారు. ఇందులో పలు రాష్ట్రాల అభివృద్ధి నమూనాలను సేన్ చర్చించారు. తమిళనాడు ఇతర రాష్ట్రాల కంటే ఎందుకు, ఏ రంగాలలో ముందున్నదనే విషయాన్ని ఆయన గణాంక సైతంగా చెప్పుకొచ్చారు. దేశ ఆర్థిక ప్రగతి తీవ్ర మందగమనంలో ఉన్నప్పుడూ.. తమిళనాడు వృద్ధి బాటలోనే పయనించిందని సేన్ ప్రశంసించారు. దేశం మొత్తంలో తయారీ రంగంలో గుజరాత్ ముందంజలో ఉన్నప్పటికీ, అభివృద్ధి పంపిణీ, మానవ వనరుల అభివృద్ధిలో బాగా వెనకబడి ఉందని, కేరళ మానవ వనరుల అభివృద్ధిలో ముందంజలో ఉన్నా.. తయారీ రంగం, ఐటిలో బాగా వెనుకబడిందని వివరించారు. కానీ, అన్ని రంగాలలో సంతులిత అభివృద్ధి సాధించిన ఏకైక రాష్ట్రంగా తమిళనాడు నిలిచిందని, ఇదంతా తమిళనాడు పాలకులు ఆచరించిన రాజకీయ సిద్ధాంతం చలువేనని ఆయన విశ్లే షించారు. స్వాతంత్ర్యానికి పూర్వమే ఆ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టిందని, గ్రామీణ స్థాయినుంచే ఉచిత వృత్తి విద్యకు ప్రాధాన్యతనిచ్చిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఇక.. సంక్షేమ పథకాలను 'ఉచితాలు' అంటూ ఎద్దేవా చేస్తూ.. వాటి సామాజిక, ఆర్థిక ప్రయోజనాలను తక్కువ చేసి చూపే ప్రయత్నాలూ జరుగుతున్నాయి. ప్రజల సొమ్మును మిఠాయిలుగా పంచుతున్నారని వాదించేవారు మన ప్రభుత్వాలు కట్టించిన ఉచిత టాయిలెట్లు, అందించిన గ్యాస్ కనెక్షన్లు, గృహ పథకాలూ అలాంటివేనని చెప్పగలరా? అంటే.. లేదు అనే సమాధానమే వస్తుంది. ఉచితాలు, అనుచితాల విషయంలో తార్కికమైన చర్చ కంటే.. రాజకీయ విమర్శలు అధికం కావటంతో మన పథకాలలో ఏవి ఉచితాలు, ఏవి అనుచితాలనేది నిర్దిష్టంగా గీతగీసినట్లు వేరుచేయటం కష్టంగామారుతోంది. బీహార్, మధ్యప్ర దేశ్ రాష్ట్రాల్లో ప్రభుత్వ స్కూలులో చదివే బాలికలకు సైకిళ్ల పంపిణీ జరుగుతోంది. తమిళనాడులో గతంలో 'అమ్మ'క్యాంటీన్లు, వర్తమానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 'అన్న' క్యాంటీన్లు నడుస్తున్నాయి. ఈ పథకాలన్నీ మంచి ఫలితాలను రాబట్టాయని స్పష్టంగా తెలుస్తూనే ఉంది. బీహార్‌లో సైకిళ్ల మూలంగా బాలికా విద్య పెరిగింది. పొరుగూళ్లకువెళ్లి చదువుకునే వీలు.. వారికి స్వేచ్ఛనూ ఇచ్చింది. అన్న క్యాంటీన్ల మూలంగా పట్టణ, నగర ప్రాంతాలలోని వీధి వ్యాపారులు, శ్రామిక వర్గం వేళకింత చౌకగా పొట్ట నింపుకుంటున్నారు. ఢిల్లీలో ఆమ్‌ఆద్మీ పార్టీ ఇచ్చిన ఉచితవిద్యుత్ ఉన్నత, మధ్యతరగతికి కంటగింపుగా ఉన్నప్ప టికీ, దేశరాజధానిలో ఈ వర్గాలకు సేవలందించే లక్షలాది పేద, అసంఘటిత రంగ కార్మికులకు మేలు జరిగింది. తెలంగాణలో ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్‌టిసి ప్రయాణం విషయంలోనూ పేద, దిగువ మధ్యతరగతి శ్రామిక వర్గాలకు కలుగుతున్న మేలును నేడు ప్రత్యక్షంగా చూస్తున్నాం.ఏది సంక్షేమ పథకం? ఏది ఉచితం? అనే విషయంలో సామాన్యులతో పోల్చితే కంటే సామాజికవేత్తలు, ఆర్థికవేత్తల దృష్టికోణం భిన్నంగా ఉంది. వ్యక్తి ప్రయోజనం 'కంటే సామాజిక ప్రయోజనం చేకూర్చే విద్య, ఆరోగ్య సేవలు పౌరులకు ఉచితంగా లభిస్తే, దీర్ఘకాలంలో వాటి ఫలితం ఉంటుందని వారి వాదన. ఉచితాలపై గతంలో సుప్రీంకోర్టులో దాఖలైన కేసు విచారణ సమయంలో నాటి చీఫ్ జస్టిస్ ఎన్.వి రమణ మాట్లాడుతూ.. 'ఒక క్షురకునికి షేవింగ్ కిట్, ఒక విద్యార్థికి సైకిల్, గీత కార్మికులకు అవసరమైన పనిముట్లు, రజకునికి ఇస్త్రీ తయారీ రంగంలో గుజరాత్ ముందంజలో ఉన్నప్పటికీ, అభివృద్ధి పంపిణీ, మానవ వనరుల అభివృద్ధిలో బాగా వెనకబడి ఉందని, కేరళ మానవ వనరుల అభివృద్ధిలో ముందంజలో ఉన్నా.. తయారీ రంగం, ఐటిలో బాగా వెనుకబడిందని వివరించారు. మన స్వరాజ్య పోరాట లక్ష్యం కేవలం స్వాతంత్ర్యాన్ని పొందటమే కాదు. ఒక సర్వసత్తాక, సంక్షేమ, స్వావలంబన గల దేశంగా దీనిని మలచటం కూడా. కనుక, ఉమ్మడి అవసరాల్ని తీర్చటానికి పౌరులు ఏర్పరుచుకున్న పాలనా వ్యవస్థలు.. తమ రాజకీయ అధికారం కోసం అసలు లక్ష్యాన్ని పణంగా పెట్టి పౌరులు పేదలను తాత్కాలికంగా సంతోషపెట్టినా దీర్ఘకాలంలో నష్టపోయేది పేదలేనని వాస్తవాన్ని ఎరుకలో ఉంచుకుంటూ పథకాల రూపకల్పన చేయాలి. సకల జనులకు స్వాతంత్ర ఫలాలు అందే వరకు అవసరమైన మేర సంక్షేమం అందించాల్సిన బాధ్యత నుంచి మన ప్రభుత్వాలు వైదొలగకుండా చూడాల్సిన బాధ్యత పౌరసమాజం మీదే ఉంది.


# అజాత శత్రువు అటల్ జీ



రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని దక్కించుకున్న గొప్ప నాయకుడు వాజ్ పెయి. ప్రజా సేవ కోసం బ్రహ్మచారిగా ఉండిపోయి... తన జీవితం మొత్తం దేశం కోసం అంకితం చేశారు. రెండు సీట్ల పార్టీని దేశ రాజకీయ చరిత్రలోనే అధికార పార్టీగా మలచిన అపర చాణుక్యుడు. పార్లమెంట్ సాక్షిగా నెహ్రూలాంటి నేతల్ని సైతం గడగడలాడించారు. హీటెక్కించే ప్రసంగాలు చేయడంలోనే కాదు.. హాస్యం పండించడంలోనూ ఆయనకు ఆయనే సాటి. ప్రసంగాల్లో... చట్ట సభల్లో మధ్యమధ్యలో కవిత్వాన్ని కలగలిపి అందరితో శెభాష్ అనిపించుకున్నారు. ఆయన వాగ్ధాటి ఎలాంటిదంటే.. భారత ప్రధానిగా ఉన్న నెహ్రూనే ఓ సందర్భంలో.. అటల్ జీ దేశానికి ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీని, దాని మిత్రపార్టీలను ధీటుగా ఎదుర్కొని.. మిత్రపక్షాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి అధికారం హస్తగతం చేసుకున్న నేత వాజ్‌పేయి. ప్రధానిగా పూర్తి పదవీకాలం పూర్తి చేసిన తొలి కాంగ్రెసేతర నేతగా వాజ్‌పేయి నిలిచారు. ఆర్‌ఎస్‌ఎస్, జనసంఘ్ నుంచి వచ్చినా... బీజేపీ లీడర్ గా ఎదిగినా.. అన్నివర్గాల ప్రజల మనసును గెలుచుకున్న వ్యక్తి అటల్ బీహారీ వాజ్ పేయి. కాంగ్రెస్ కు వ్యతిరేకంగా ఏర్పడ్డ ఎన్డీయే కూటమికి సెక్యులర్ ఫేస్ ఇవ్వడానికి ఎంతగానో కృషిచేశారాయన. అటల్ బిహారీ వాజపేయి డిసెంబర్ 25 1924 న గ్వాలియర్ లోని ఒక మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. ఆయన తల్లిదండ్రులు కృష్ణాదేవి, కృష్ణబిహారీ వాజపేయి. ఆయన తాత పండిట్ శ్యాం లాల్ వాజపేయి వారి పూర్వీకుల నివాస ప్రాంతమైన ఉత్తరప్రదేశ్ లోని బటేశ్వర్ నుండి గ్వాలియర్ లోని మొరీనాకు వలస వెళ్ళాడు. ఆయన తండ్రి కృష్ణబిహారీ వాజపేయి గ్వాలియర్ ప్రాంతంలో ఒక ఉపాధ్యాయుడు, కవి. వాజపేయి గ్వాలియర్ లోని సరస్వతి శిశు మందిర్ లో విద్యాభ్యాసం చేశాడు. గ్వాలియర్ విక్టోరియా కళాశాల (ప్రస్తుతం లక్ష్మీబాయి కళాశాల)లో చేరి హిందీ, ఆంగ్లము, సంస్కృతంలో అత్యంత ప్రతిభావంతునిగా పట్ట భద్రుడైనాడు. కాన్పూరు లోని దయానంద ఆంగ్లో వైదిక కళాశాలనుండి రాజనీతిశాస్త్రంలో ఎం.ఎ పట్టాను పొందాడు. ఎం.ఎ డిగ్రీని ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైనాడు. వాజపేయి గ్వాలియర్లో ఆర్య సమాజపు యువ విభాగమైన ఆర్య కుమార్ సభతో తన సామాజిక కార్యశీలతను ప్రారంభించి, 1944లో ఆ విభాగానికి ప్రధాన కార్యదర్శి అయ్యాడు. ఆయన 1939 లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్.)లో కూడా చేరాడు. బాబా ఆమ్టే ప్రభావంతో ఆయన 1940-44 లలో అధికార్ల శిక్షణా కేంద్రానికి హాజరైనాడు. ఆయన 1947 లో "పూర్తి స్థాయి సేవకుడు" అనగా ఆర్.ఎస్.ఎస్. ప్రచారక్ అయ్యాడు. ఆయన దేశ విభజన తర్వాత జరిగిన అల్లర్ల వల్ల న్యాయ శాస్త్ర విద్యాభ్యాసాన్ని మధ్యలోనే ఆపేశాడు. రాష్ట్రీయ స్వయంసేయక్ సంఘ్ విస్తారక్ గా ఉత్తరప్రదేశ్ వెళ్ళిన వాజపేయి, అక్కడ దీన్ దయాళ్ ఉపాధ్యాయ నడుపుతున్న "రాష్ట్రధర్మ" (హిందీ మాసపత్రిక), "పాంచజన్య" (హిందీ వారపత్రిక) పత్రికలలోను, స్వదేశ్", "వీర్ అర్జున్" వంటి దిన పత్రికలలోనూ పనిచేయటం ప్రారంభించాడు. వాజపేయి జీవితాంతం బ్రహ్మచారిగా జీవించాడు. 1942 ఆగస్టులో క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో, ఆయన తన అన్న ప్రేమ్‌తో కలిసి 23 రోజుల పాటు అరెస్టయిన సందర్భంలో వాజపేయికి తొలిసారిగా రాజకీయాలతో పరిచయ మేర్పడింది. 1951 లో క్రొత్తగా ఏర్పడిన భారతీయ జనసంఘ్ అనే హిందూ దక్షిణ పక్ష రాజకీయ పార్టీలో పనిచేయడానికి, దీన్ దయాళ్ ఉపాధ్యాయతో పాటు వాజపేయిని ఆర్.ఎస్.ఎస్ నియమించింది. ఇది ఆర్.ఎస్.ఎస్ తో కలిసి పనిచేస్తున్న రాజకీయ పార్టీ. ఆయన ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న పార్టీ ఉత్తర విభాగానికి జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించాడు. అనతి కాలంలోనే జనసంఘ్ నాయకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ అనుయాయిగా, సహాయకునిగా మారాడు. 1957లో వాజపేయి బల్రామ్‌పూర్ నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికయ్యాడు. ఆయన వాగ్ధాటి మూలంగా, అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఏదో ఒకరోజు వాజపేయి దేశ ప్రధాని అవుతాడని ఊహించాడు. ఆయనకు గల వాగ్ధాటి, సంస్థాగతమైన నైపుణ్యాల కారణంగా జనసంఘ్‌లో ముఖ్యనేతగా ఎదిగాడు. దీన్దయాళ్ ఉపాధ్యాయ మరణానంతరం జనసంఘ్ మొత్తం బాధ్యత, యువ వాజపేయిపై పడింది. 1968 లో జనసంఘ్ జాతీయ అధ్యక్షునిగా ఎదిగాడు. నానాజీ దేశ్‌ముఖ్, బాల్‌రాజ్ మధోక్, లాల్ కృష్ణ అద్వానీ లతో కలిసి జనసంఘ్‌ను జాతీయస్థాయి ప్రాముఖ్యతను సంతరించుకునే దిశగా నడిపించాడు. 1975, 1977 ల మధ్య, భారత జాతీయ కాంగ్రెసు పార్టీకి చెందిన ప్రధాని, ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన ఎమర్జన్సీ కాలంలో అనేకమంది విపక్ష నాయకులతో పాటు అరెస్టు అయ్యాడు. 1977 లో సంఘ సంస్కర్త జయప్రకాశ్ నారాయణ్, కాంగ్రెసు పార్టీకి వ్యతిరేకంగా సంఘటితమై పోరాడటానికి, అన్ని ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు ఇచ్చిన పిలుపు మేరకు, వాజపేయి జనసంఘ్‌ను క్రొత్తగా ఏర్పడిన సంకీర్ణ కూటమి, జనతాపార్టీలో విలీనం చేశాడు. 1977 సార్వత్రిక ఎన్నికలలో జనతా పార్టీ విజయం తరువాత ఆయన మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రిగా పనిచేశాడు. విదేశీ వ్యవహారాల మంత్రిగా ఆయన ఐక్యరాజ్య సమితి యొక్క సర్వప్రతినిధి సభలో హిందీలో ప్రసంగించిన మొట్టమొదటి వ్యక్తిగా నిలిచాడు. 1979లో జనతా ప్రభుత్వం కూలిపోయే నాటికి వాజపేయి, స్వతంత్రంగా గౌరవప్రథమైన రాజకీయవేత్తగా, అనుభవ జ్ఞుడైన నాయకునిగా ఎదిగాడు. వాజపేయి, జనసంఘ్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌ల నుండి వచ్చిన తన సహచరులను, ముఖ్యంగా దీర్ఘకాల స్నేహితులైన ఎల్.కె.అద్వానీ, భైరాన్ సింగ్ షెకావత్ లను కలుపుకొని 1980 లో భారతీయ జనతా పార్టీని ఏర్పరచి, మొట్టమొదటి అధ్యక్షునిగా పనిచేసాడు. జనతా ప్రభుత్వం తర్వాత వచ్చిన ఇందిరా కాంగ్రెసు ప్రభుత్వానికి బలమైన విమర్శకునిగా అవతరించాడు.1995 నవంబరులో ముంబాయిలో జరిగిన బి.జె.పి సమావేశంలో బి.జె.పి అధ్యక్షుడైన లాల్ కృష్ణ అద్వానీ వాజపేయిని ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించాడు. 1996 మే నెలలో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో బి.జె.పి విజయం సాధించింది. వాజపేయి 1996 నుండి 2004 ల మధ్య మూడు పర్యాయాలు ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించాడు. వాజపేయి ప్రభుత్వం యేర్పడిన నెలరోజులలోనే ప్రోక్రాన్ అణు పరీక్షలు జగిపారు. ఢిల్లీ-లాహోర్ బస్సును 1999 ఫిబ్రవరిలో ప్రారంభించారు. కార్గిల్ యుద్ధం, భారత్ పాకిస్తాన్ మధ్య మే - జూలై 1999 లో కాశ్మీర్ లోని కార్గిల్ జిల్లాలోను, మరికొన్ని సరిహద్దుల వద్దనూ జరిగింది. మూడవ దఫా పరిపాలనా కాలంలో అనేక దేశీయ ఆర్థిక, మౌలిక సంస్కరణలను చేపట్టాడు. వాటిలో ప్రైవేటు రంగాన్ని, విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించాడు. నేషనల్ హైవే డెవలప్‌మెంటు ప్రాజెక్టు", "ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన" వాజపేయి అభిమాన ప్రాజెక్టులు చేపట్టాడు.2001 లో వాజపేయి ప్రభుత్వం, ప్రాథమిక, మాధ్యమిక విద్యాభివృద్ధి లక్ష్యంగా సర్వశిక్షా అభియాన్ అనే ప్రసిద్ధ కార్యక్రమాన్ని ప్రారంభించింది. 2005 డిసెంబర్ నెలలో వాజపేయి క్రియాశీల రాజకీయాలనుండి నిష్క్రమిస్తు న్నట్లు ప్రకటించి, "ఇకనుండి లాల్ కృష్ణ అద్వానీ, ప్రమోద్ మహాజన్‌లు భారతీయ జనతా పార్టీకి రామలక్ష్మణుల వంటివారు" అని ప్రకటించాడు. భారతదేశ రాజ్యసభలో అప్పటి ప్రధాని డా.మన్మోహన్ సింగ్ తన ప్రసంగంలో వాజపేయిని రాజకీయ భీష్మునిగా అభివర్ణించాడు. అటల్ బిహారీ వాజ్‌పేయిని ఆయన శత్రువులు కూడా విమర్శించరు. 'అజాత శత్రువు, సర్వప్రియుడు, సర్వమాన్య' లాంటి ఉపమానాలను ఆయన పేరుతో జోడిస్తారు. అనారోగ్య కారణాలతో అటల్ జీ 2018 ఆగష్టు 16న మృతి చెందారు. ఆటల్ జీ జన్మదినమైన డిసెంబర్ 25 ను భారత ప్రభుత్వం సుపరి పాలనా దినంగా ప్రకటించింది.

# వందకు వంద ఫలితాలు సమాజ పతనానికి సంకేతం

ప్రతి విద్యా సంవత్సరాంతంలో వినిపించే ఒకే ఒక డిమాండ్... వందకు వందశాతం ఫలితాలు. ఈ సంఖ్యే నాణ్యతకు ప్రమాణంగా మారిపోయింది. కానీ ఈ ఫలితాల వెనుక దాగి ఉన్న మౌన త్యాగం... పిల్లల బాల్యం, వారి మానసిక ఆరోగ్యం, వారి హక్కులు. మార్కులే ప్రధాన ప్రమాణంగా మారినప్పుడు, పిల్లాడు నేర్చుకునే మనిషిగా కాకుండా ఒక గణాంకంగా మారుతున్నాడు. ప్రశ్నలు అడగడం అనే తన సహజ గుణాన్ని జిజ్ఞాసను కోల్పోతున్నాడు. ప్రశ్నలు అడగడం వాటికి సమాధానాలు అన్వేషిస్తూ సాగడం అనే చర్య ఒక వృథా ప్రయాసగా మారిపోయిన ఈ తరుణంలో , తప్పులు చేయడం వైఫల్యం పొందడం తద్వారా కొత్త జ్ఞానాన్ని సంపాదించడం అనే విషయం ఒక పనికిమాలిన పనిగా తీర్చిదిద్దబడిన నేటి పరిస్థితులలో, పిల్లవాడు తన స్వతః జ్ఞానాన్ని తానే తొక్కివేసుకుంటున్నాడు. తక్కువ మార్కులు నేరంగా పరిగణింపబడుతున్న ఈ సమాజంలో, ఫెయిల్ అవ్వడం క్షమించరాని అవమానంగా మారిన ఇవాల్టి రోజున పిల్లవాడు తనకేం కావాలో తానే తేల్చుకోలేక అనేక పక్కదారులు పడుతున్నాడు. చివరికి బాల్యాన్ని, భవిష్యత్తును రెండింటినీ కోల్పోతూ ఒక భరించలేని ఆవేశాలకు, అర్థంపర్థం లేని ఆలోచనలకు బానిసలా మారుతున్నాడు. ఇది విద్యను భయంతో నడిపించే విధానంగా మార్చడం వలన కలిగిన ఒక దుష్ఫలితం. ఇది బాలల హక్కుల ఆత్మకు విరుద్ధం. ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల కన్వెన్షన్ (యుఎన్‌సిఆర్‌సి) ప్రకారం ప్రతి పిల్లాడికి భయపడకుండా నేర్చుకునే హక్కు ఉంది. ఆర్టికల్ 28 విద్య హక్కును, ఆర్టికల్ 29 విద్య యొక్క అసలైన లక్ష్యాన్ని ఇంకా స్పష్టంగా నిర్వచిస్తాయి. విద్య లక్ష్యం కేవలం మార్కులు కాదని బీ పిల్లవాడి వ్యక్తిత్వం, ఆలోచనా శక్తి మానసిక-శారీరక సామర్థ్యాల సంపూర్ణ అభివృద్ధి దిశగా ఆ లక్ష్యం సాగాలని . అయితే నేటి పరీక్షా కేంద్రిత వ్యవస్థలో ఈ లక్ష్యం క్రమంగా మసకబారుతోంది, లక్ష్యం దిశనూ మార్చుకుంటోంది. యుఎన్‌సిఆర్‌సి ఆర్టికల్ 31 ప్రకారం పిల్లాడికి ఆడుకునే, విశ్రాంతి తీసుకునే హక్కు ఉంది. కానీ నేటి టైం టేబుల్‌లో ఈ హక్కు దాదాపు కనుమరుగైంది. సిలబస్ భారం, పరీక్షల ఒత్తిడి మధ్య బాల్యం నిశ్శబ్దంగా తొక్కబడుతోంది. ఆడుకోవడం టైం వేస్ట్‌గా ముద్ర వేయబడితే, పిల్లాడి మానసిక ఆరోగ్యం ఎవరి బాధ్యత? తద్వారా పిల్లవాడు కోల్పోతున్న శారీరక ఎదుగుదలకు ఎవరు మూల్యం చెల్లించాలి? అలాగే ఆర్టికల్ 12, 19లు పిల్లాడి గౌరవం, భద్రత, తన అభిప్రాయం చెప్పే హక్కును గుర్తు చేస్తాయి. కానీ మార్కుల ఆధారిత విద్యలో పిల్లాడి స్వరం వినిపించడం లేదు. ఉపాధ్యాయుడిపై ఫలితాల బాధ్యత మోపబడుతున్నప్పటికీ, బాల్యానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించే స్వేచ్ఛ మాత్రం ఇవ్వబడటం లేదు.) ఈ మొత్తం చర్చలో తరచూ మరిచిపోతున్న మరో ముఖ్యమైన అంశం..ఉపాధ్యాయుడి పాత్ర. బాలల హక్కుల పరిరక్షణలో ఉపాధ్యాయుడు కీలకమైన స్థానం కలిగిన వ్యక్తి. యుఎన్‌సిఆర్‌సి స్ఫూర్తి ప్రకారం ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు చెప్పేవాడు కాదుబీ పిల్లాడి భద్రత, గౌరవం, అభివృద్ధిని కాపాడే బాధ్యత కలిగిన మార్గదర్శి. కానీ నేటి ఫలితాల కేంద్రిత వ్యవస్థలో ఉపాధ్యాయుడి పాత్ర తీవ్రమైన ఒత్తిడికి లోనవుతోంది. పిల్లవాడిని వాడి స్వచ్ఛ జీవితంలో నుంచీ పెకలించి ఒక అదనపు మోతలా చదువును రుద్దే వ్యక్తిలా నేటి ఉపాధ్యాయుడు మార్చబడ్డాడు. వందకు వంద ఫలితాల డిమాండ్ ఉపాధ్యాయుడిని బోధకుడిగా కాకుండా, ఫలితాలు ఉత్పత్తి చేసే నిర్వాహకుడిగా మారుస్తోంది. విద్యార్థి వెనుకబడ్డప్పుడు, కారణాలను విశ్లేషించకుండానే, నేరుగా బాధ్యత ఉపాధ్యాయుడిపై మోపుతున్నారు. తల్లిదండ్రుల నిర్లక్ష్యం, సమాజపు ఒత్తిడి, పిల్లల మానసిక స్థితి వంటి అంశాలు పక్కకు నెట్టివేయబడి, "ఫలితాలు రాలేదు" అన్న ఒకే ఒక్క ప్రమాణంతో ఉపాధ్యాయుడి సామర్థ్యాన్ని కొలవడం పరిపాటిగా మారింది. ఈ పరిస్థితుల్లో ఉపాధ్యాయుడు బాల్యానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించాలనుకున్నా, భయంలేని తరగతి గదిని నిర్మించాలనుకున్నా, వ్యవస్థ అతనికి ఆ స్వేచ్ఛ ఇవ్వడం లేదు. సిలబస్ పూర్తి చేయాలి, పరీక్షల కోసం డ్రిల్ చేయాలి, ఫలితాలు మెరుగుపరచాలి.. ఇవే ప్రధాన ఆదేశాలుగా మారాయి. ఫలితంగా, పిల్లవాడి భావోద్వేగాలు, అభిప్రాయాలు, ఆడుకునే హక్కు వంటి అంశాలు ద్వితీయ స్థాయికి నెట్టబడుతున్నాయి. ఇది ఉపాధ్యాయుడికి కూడా ఒక మానసిక సంఘర్షణ. ఒక వైపు బాలల హక్కులను గౌరవించాలనే వృత్తి ధర్మం, మరో వైపు ఫలితాల ఒత్తిడి. ఈ ద్వంద్వ బాధ్యతల మధ్య ఉపాధ్యాయుడు కూడా తన వృత్తి ఆనందాన్ని కోల్పోతున్నాడు. బాల్యాన్ని కాపాడే కాపలాదారుడిగా ఉండాల్సిన ఉపాధ్యాయుడు, అనుకోకుండా బాల్యాన్ని తొక్కే వ్యవస్థలో ఒక పావుగా మారిపోతున్నాడు. కాబట్టి బాలల హక్కుల పరిరక్షణ గురించి, వారి విద్యా సామర్థ్య ఫలితాల గురించి మాట్లాడేటప్పుడు ఉపాధ్యాయులను నిందించడం కాదుబీ వారికి అవసరమైన మద్దతు, స్వేచ్ఛ, విశ్వాసం కల్పించడం అత్యవసరం.



ఉపాధ్యాయుడికి బాల్యాన్ని గౌరవించే విద్యను అమలు చేసే అవకాశం ఇస్తేనే, విద్యార్థి మానసిక స్థితిని అర్థంచేసుకుని తదనుగుణంగా బోధన చేసే అవకాశం కల్పిస్తేనే ఐక్యరాజ్యసమితి బాలల హక్కులు నిజంగా తరగతి గదిలో ఆచరణలోకి వస్తాయి. లేకపోతే, వందకు వంద ఫలితాల కోసం సాగుతున్న పోటీలో, పిల్లలతో పాటు ఉపాధ్యాయులూ ఓడిపోయే ప్రమాదం ఉంది. వందకు వంద ఫలితాలు తప్పు కావు. అవి నిశ్చింతతో కూడుకున్న, ఆనందమయ అవకాశాల ఫలితంగా, నిర్భయ లోకంలో సాధించబడాలి అంతేకానీ ఇష్టంలేని తప్పనిసరి వ్యాపకంగా మారి భయంతో, అవమానంతో, మానసిక ఒత్తిడితో సాధించబడితే, అవి విద్యా విజయాలు కాకుండా బాల్య హక్కుల ఉల్లంఘనలుగా మారతాయి. పరీక్షల్లో పాస్ అయిన పిల్లాడు, జీవితాన్ని ఎదుర్కొనే ధైర్యం కోల్పోతే సమాజం నిజంగా గెలిచినట్టేనా!? అన్న ప్రశ్న ఎదురవుతోంది. పరీక్షలలో ఉత్తీర్ణత సాధించలేని విద్యార్థి లేదా వంద శాతం ఫలితాలు సాధించలేని పాఠశాల పైన ప్రకటించబడుతున్న నిర్లక్ష్య చూపు ఏ సమాజ పతనానికి సంకేతంగా మారుతోంది, అది ఏ దిశగా వ్యవస్థను తీసుకువెళుతోంది!? మనమే ఆలోచించుకోవాలి. కాబట్టి అవసరం వందకు వంద మార్కులుకాదుబీ వందకు వందశాతం ఉత్తీర్ణతా కాదు. వందకు వంద శాతం బాల్యానికి గౌరవం. బాల్యం కోల్పోయిన సమాజం, చివరికి మనుషులనే కోల్పోతుంది. ఈ నిజాన్ని గుర్తించే సమయం ఇదే. విద్యా వ్యవస్థ మారాల్సిన అవసరమూ ఇప్పుడే.

# ఆకాశమే హద్దు

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో మైలురాయిని అధిగమించింది. తన అత్యంత శక్తిమంతమైన 'బాహుబలి' రాకెట్ ాఎవీ3-వీ6 ద్వారా అమెరికాకు చెందిన 'బ్లూబర్డ్ 6' (దీశ్రీబవదీఱతీస 6) ఉపగ్రహాన్ని బుధవారం విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుంచి జరిగిన ఈ ప్రయోగం భారతీయ అంతరిక్ష రంగ చరిత్రలో అతిపెద్ద వాణిజ్య విజయంగా నిలిచిపోయింది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ 'ఇస్రో' ఈరోజు (2025, డిసెంబర్ 24) ప్రయోగించిన 'బ్లూబర్డ్ బ్లాక్-2' ఉపగ్రహం టెలికాం రంగంలో ఒక సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టనుంది. సాధారణంగా మనం వాడే ఇంటర్నెట్ కోసం ప్రత్యేకమైన డిష్‌లు లేదా శాటిలైట్ ఫోన్‌లు అవసరమవుతాయి. కానీ, 'బ్లూబర్డ్ బ్లాక్-2' సాంకేతికతతో ఎటువంటి అదనపు పరికరాలు లేకుండానే మన సాధారణ 4జీ/5జీ స్మార్ట్‌ఫోన్‌లకు నేరుగా బ్రాడ్‌బ్యాండ్ సిగ్నల్స్ అందుతాయి. ఇది మొబైల్ కనెక్టివిటీలో ఒక అద్భుతమైన మార్పును తీసుకురానుంది.



### మారుమూల ప్రాంతాలకు డిజిటల్ వెలుగులు

భారతదేశంలోని పలు గ్రామీణ, అటవీ, కొండ ప్రాంతాల్లో ఇప్పటికీ మొబైల్ టవర్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్లూబర్డ్ బ్లాక్-2 ఈ 'డిజిటల్ డివైడ్'ను శాశ్వతంగా పరిష్కరించనుంది. భౌగోళిక అడ్డంకులు ఏమి ఉన్నా, అంతరిక్షం నుండి వచ్చే సిగ్నల్స్ ప్రతి మారుమూల గ్రామానికి చేరువవుతాయి. దీనివల్ల ఆ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఆన్‌లైన్ విద్య, రోగులకు టెలిమెడిసిన్, రైతులకు ఈ-గవర్నెన్స్ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయి.

అమెరికాకు చెందిన 'ఏఎస్‌టీ స్పేస్‌మొబైల్' రూపొందించిన ఈ ఉపగ్రహం ప్రత్యేకత ఏంటంటే.. దీనివల్ల ఎలాంటి అదనపు పరికరాలు లేకుండానే సాధారణ స్మార్ట్‌ఫోన్లకు నేరుగా అంతరిక్షం నుంచి 4+/5+ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందుతాయి. ఈ ప్రయోగంలో ఒక ఆసక్తికరమైన మలుపు చోటుచేసుకుంది. ముందుగా ఉదయం 8:54 గంటలకే రాకెట్ బయలుదేరాల్సి ఉంది. కానీ రాకెట్ వెళ్లే మార్గంలో అంతరిక్ష వ్యర్థాలు, లేదా ఇతర ఉపగ్రహాలు ఢీకొనే ప్రమాదం ఉందని ఇస్రో శాస్త్రవేత్తలు గుర్తించారు. దీంతో అప్రమత్తమైన ఇస్రో, కచ్చితమైన సమయ పాలనతో ప్రయోగాన్ని 90 సెకన్ల పాటు ఆలస్యం చేసి, 8:55 గంటల 30 సెకన్లకు ప్రయోగించింది. తద్వారా పెను ప్రమాదాన్ని నివారించి విజయాన్ని అందుకుంది.

ప్రయోగం విజయవంతమైన తర్వాత ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ మాట్లాడుతూ.. "ఎల్వీఎం3 రాకెట్ తన అద్భుతమైన ట్రాక్ రికార్డును మరోసారి నిరూపించుకుంది. ప్రపంచంలోనే అత్యుత్తమ రాకెట్లలో ఇదొకటని నిరూపితమైంది" అని సంతోషం వ్యక్తం చేశారు. ఇది ఇస్రో చేపట్టిన మూడవ పూర్తి స్థాయి వాణిజ్య మిషన్ కావడం విశేషం.

### విపత్తు సమయాల్లో..

ఎక్కడైనా వరదలు, భూకంపాలు లేదా తుఫానులు సంభవించినప్పుడు భూమిపై ఉండే మొబైల్ టవర్లు కూలిపోవడం చూస్తుంటాం. అటువంటి విపత్కర పరిస్థితుల్లో ఆయా ప్రాంతాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయి, రెస్క్యూ ఆపరేషన్లు అసాధ్యమవుతుంటాయి. అయితే 'బ్లూబర్డ్ బ్లాక్-2' అటువంటి సమయాల్లో ఆపద్బాంధవునిలా పనిచేస్తుంది. భూ నెట్‌వర్క్‌లతో సంబంధం లేకుండా నేరుగా ఉపగ్రహం నుండి సిగ్నల్స్‌ను అందిస్తుంది. తద్వారా సహాయక చర్యలు వేగవంతం అవుతాయి. బాధితుల ప్రాణాలను కాపాడటానికి అవకాశం మెరుగుపడుతుంది.

### 'నో సిగ్నల్ లాస్'..

మనం ప్రయాణాల్లో ఉన్నప్పుడు లేదా అడవుల గుండా వెళ్తున్నప్పుడు తరచుగా కాల్ డ్రాప్స్ లేదా డేటా సిగ్నల్ కోల్పోతుంటాం. అయితే 'బ్లూబర్డ్ బ్లాక్-2' ప్రవేశపెడుతున్న 'నో సిగ్నల్ లాస్' ఫీచర్ దీనికి శాశ్వత పరిష్కారం చూపిస్తుంది. మనం ఎక్కడ ఉన్నా, ఏ వాతావరణ పరిస్థితుల్లో ఉన్నా స్థిరమైన, హై-స్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ అందుతుంది. ఫలితంగా డెడ్ జోన్‌లు అనే మాటే ఉండదు. నిరంతరాయంగా డేటా ప్రసారం అందించడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశ్యం.

### గ్లోబల్ స్పేస్ మార్కెట్‌లో..

ఈ మిషన్ అంతరిక్ష రంగంలో భారతదేశ శక్తిని ప్రపంచానికి చాటి చెబుతుంది. బ్లూబర్డ్ ఉపగ్రహాలను ఇస్రో తన బాహుబలి రాకెట్ ాఎవీ3 ద్వారా ప్రయోగించడం ద్వారా, అంతర్జాతీయ వాణిజ్య మార్కెట్‌లో భారత్ తిరుగులేని శక్తిగా ఎదగనుంది. ఇది న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) వంటి సంస్థలకు మరిన్ని విదేశీ ప్రాజెక్టులను దక్కించుకునేందుకు, దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇవ్వడానికి దోహదపడుతుంది.

### భవిష్యత్ డిజిటల్ విప్లవానికి పునాది

బ్లూబర్డ్ బ్లాక్-2 ప్రయోగం రాబోయే రోజుల్లో 'కనెక్టెడ్ వరల్డ్' కలలను నిజం చేయనుంది. ప్రతి ఒక్కరికీ, ప్రతి చోటా ఇంటర్నెట్ అందుబాటులో ఉండాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. ఇది కేవలం సాంకేతిక మార్పు మాత్రమే కాదు.. సామాజిక, ఆర్థిక విప్లవం. ప్రపంచ డిజిటల్ మ్యాప్‌లో భారతదేశాన్ని అత్యున్నత స్థానంలో నిలపనుంది. అలాగే దేశంలోని సామాన్యుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ ఉపగ్రహం కీలక పాత్ర పోషించనుంది.

# 'మహా' సంచలనం.. 20 ఏళ్లకు కలసిన 'ఠాక్రేలు'

**ముంబై:** సుమారు 20 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మహారాష్ట్ర రాజకీయాల్లో ఒక అరుదైన దృశ్యం కనిపించింది. విభేదాలతో విడిపోయిన ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే మళ్లీ ఒక్కటయ్యారు. నేడు (బుధవారం) జరిగిన ఒక భారీ బహిరంగ సభలో ఇద్దరూ కలసి పాల్గొన్నారు. జనవరి 15న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో శివసేన (ఠాక్రే వర్గం), మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) కలిసి పోటీ చేస్తాయని ప్రకటించారు.



### కుటుంబ సభ్యుల సమక్షంలో..

ముంబైలోని ఒక వేదికపై ఇద్దరు సోదరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి కనిపించడంతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం వెల్లువిరిసింది. ఈ కలయికను ఉద్దేశించి సీనియర్ నేత సంజయ్ రౌత్ మాట్లాడుతూ, దీనిని ఒక శుభప్రదమైన ప్రారంభంగా అభివర్ణించారు. ముంబై మహానగర పాలక సంస్థ (బీఎంసీ)తో పాటు ఇతర కార్పొరేషన్లపై కాషాయ జెండా ఎగరాలంటే ఈ కలయిక అనివార్యమని ఆయన అన్నారు.

### వారసత్వ పోరాటమే స్ఫూర్తి

ఈ సభలో ఉద్ధవ్ ఠాక్రే భావోద్వేగంతో మాట్లాడారు. తమ తాత ప్రబోధన్‌కర్ ఠాక్రే, తండ్రి బాలాసాహెబ్ ఠాక్రేల ఆశయాల గురించి గుర్తు చేసుకుంటూ, తాము ఇక్కడ కేవలం ఇద్దరు వ్యక్తులుగా కాకుండా ఠాక్రే సోదరులుగా నిలుచున్నామని అన్నారు. శివసేన స్థాపించి 60 ఏళ్లు అవుతున్న తరుణంలో, మరాఠీ ప్రజల ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

### ముంబై రక్షణే పరమావధి

మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే ప్రత్యర్థులపై విమర్శలు గుప్పిస్తూ.. కొందరు నేతలు ముంబైని నాశనం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. తాము విడిపోయి పోరాడితే అది ఇక్కడి అమరవీరులకు చేసే అవమానమవుతుందన్నారు. రాజ్ ఠాక్రే తన ప్రసంగంలో సంఘీభావం చాటారు. వ్యక్తిగత అపార్థాల కన్నా మహారాష్ట్ర గౌరవమే గొప్పదన్నారు. సీట్ల పంపకాల కంటే ముంబై ప్రయోజనాలే తమకు ముఖ్యమని, నాసిక్ వంటి ఇతర కార్పొరేషన్లలో కూడా ఈ పొత్తు కొనసాగుతుందని అన్నారు. కాగా ఈ పొత్తు ద్వారా ముంబై పీఠాన్ని దక్కించుకుంటామని రాజ్ ఠాక్రే ధీమా వ్యక్తం చేశారు.

# విజయ్‌తో రాహుల్'.. సీక్రెట్ వెల్లడించిన టీవీకే నేత

**చెన్నై:** తమిళనాడు రాజకీయ రంగస్థలంపై సరికొత్త సమీకరణలు మొదలయ్యాయి. దళపతి విజయ్ తన 'తమిళగ వెట్రి కజగం' (టీవీకే) పార్టీతో ప్రజల్లోకి దూసుకుపోతుంటే, జాతీయ నేత రాహుల్ గాంధీ ఆయనకు సంఘీభావం తెలపడం సంచలనంగా మారింది. ఆమధ్య కరూర్‌లో జరిగిన విషాదకర ఘటన తర్వాత విజయ్ తీవ్ర రాజకీయ ఒత్తిడిని ఎదుర్కొంటున్న సమయంలో, రాహుల్ ఆయనకు స్వయంగా ఫోన్ చేసి, మద్దతు ప్రకటించడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

### ఆ ఫోన్ కాల్ వెనుక అసలు కథ..

తాజాగా కన్యాకుమారిలో జరిగిన ఒక కార్యక్రమంలో టీవీకే నేత ఆధవ్ అర్జున ఒక ఫోన్ కాల్ రహస్యాన్ని బయటపెట్టారు. కరూర్ తొక్కిసలాట ఘటన తర్వాత విజయ్ మానసిక వేదనలో ఉన్నప్పుడు, ఆయనకు ఫోన్ చేసిన మొదటి వ్యక్తి రాహుల్ గాంధీ అని ఆయన తెలిపారు. 'బ్రదర్.. నేను ఎల్లప్పుడూ నీకు తోడుగా ఉంటాను, దేనికీ చింతించకు' అంటూ ఫోన్‌లో రాహుల్ అన్నారని ఆధవ్ అర్జున తెలిపారు. ఈ భరోసా వెనుక ఉన్నది కేవలం వారి వ్యక్తిగత స్నేహం మాత్రమే కాదని, లోతైన రాజకీయ వ్యూహం ఉందనే చర్చ సర్వత్రా మొదలైంది. అయితే ప్రస్తుతం డీఎంకే కూటమిలో ఉన్న కాంగ్రెస్, ఇలా నేరుగా విజయ్‌కు మద్దతు పలకడం అధికార పక్షానికి మింగుడు పడటం లేదు.



### డీఎంకేకు ఇది 'ప్లాన్ బి' హెచ్చరికా?

తమిళనాడులో దశాబ్దాలుగా డీఎంకే నీడలో జూనియర్ భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్, ఇప్పుడు తన వ్యూహాన్ని మారుస్తోందా? అన్న అనుమానాలు ఇప్పుడు విశ్లేషకుల్లో మొదలయ్యాయి. అయితే రాహుల్ గాంధీ, విజయ్ మధ్య ఉన్న బంధం ఈనాటిది కాదు. 2009లోనే విజయ్‌కు యూత్ కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించాలని రాహుల్ భావించారు. ఇప్పుడు విజయ్ సొంత పార్టీ పెట్టడంతో, రాహుల్ ఆయనకు అండగా నిలవడం ద్వారా డీఎంకేపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇది భవిష్యత్తులో డీఎంకేకు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది.

### బహిర్గతమైన అసహనం

విజయ్ పార్టీ కార్యక్రమాలకు పెరుగుతున్న ఆదరణ చూసి డీఎంకే ఇప్పటికే అప్రమత్తమైంది. అరుమనైలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు చివరి నిమిషంలో గైర్హాజరు కావడం వెనుక డీఎంకే ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తోంది. మరోవైపు సీనియర్ రాజకీయ నేతలు కూడా విజయ్ వైపు మొగ్గు చూపుతుండటం విశేషం. 55 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న సెంగుట్టయ్యన్ వంటి వారు విజయ్‌కు మద్దతుగా నిలవడం చూస్తుంటే భవిష్యత్తులో టీవీకే ఒక బలమైన శక్తిగా ఎదగబోతోందనే సంకేతాలు వెలువడుతున్నాయి.

### 2026 సమరానికి నాంది

2026 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాహుల్-విజయ్ దోస్తీ తమిళనాడులో కొత్త కూటములకు బాటలు వేసేలా ఉంది. ఒకవేళ కాంగ్రెస్ తన మద్దతును విజయ్ వైపు మళ్లిస్తే, రాష్ట్రంలో దశాబ్దాల రాజకీయ చరిత్ర మారిపోతుంది. 1967లో కోల్పోయిన వైభవాన్ని తిరిగి సాధించాలనే కాంగ్రెస్ ఆశలకు విజయ్ ఒక వేదికగా మారతారా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## భాజపా విధానాలతో చిరు వ్యాపారులకు దెబ్బ



భాజపా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు చిన్న వ్యాపారాలు చేసేవారిని.. ముఖ్యంగా వైశ్య వర్గాన్ని దెబ్బతీస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ వర్గానికి తాను మద్దతుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భాజపా మనస్తత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వైశ్య వర్గానికి చెందిన వ్యాపారులతో రాహుల్ భేటీ అయ్యి మాట్లాడారు. చర్చల అనంతరం వారి సమస్యలపై రాహుల్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'మా వ్యాపారం పతనానికి దగ్గరగా ఉంది.. అంటూ వైశ్య సమాజం నుంచి వచ్చిన ఆవేదన నన్ను తీవ్రంగా కలచివేసింది. దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో దోహదపడిన సమాజం.. నేడు ఇలా నిరాశలో కూరుకుపోవడం ఓ హెచ్చరిక లాంటిది. గుత్తాధిపత్య సంస్థలకు స్వేచ్ఛనిచ్చి.. చిన్న, మధ్యతరహా వ్యాపారులపై అధికారం, జీఎస్టీ వంటి విధానాలతో ప్రభుత్వం భారం మోపుతోంది. ఇది కేవలం విధాన వైఫల్యం మాత్రమే కాదు. ఉత్పత్తి, ఉపాధితో పాటు భారత భవిష్యత్తుపైనా ప్రత్యక్ష దాడి' అని ఆరోపించారు. భాజపా ప్రభుత్వ మనస్తత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని రాహుల్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో దేశ వాణిజ్యానికి వెన్నెముక అయిన వైశ్య వర్గానికి తాను మద్దతుగా నిలబడతానన్నారు.

## మూడు రోజుల్లోనే అలర్జీ వచ్చింది

దిల్లీ కాలుష్యంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తంచేశారు. ఇక్కడ ఉన్న మూడు రోజుల్లోనే తనకు అలర్జీ వచ్చిందని వెల్లడించారు. దేశ రాజధానిలో జరిగిన ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు "నేను ఇక్కడ మూడు రోజులుగా ఉంటున్నాను. ఈ కాలుష్యం వల్ల నాకు అలర్జీ వచ్చింది. నేను రవాణా శాఖ మంత్రిగా ఉన్నాను. 40 శాతం కాలుష్యానికి కారణం రవాణారంగమే. శిలాజ ఇంధనాల వాడకాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఉంది. శిలాజ ఇంధనాలు పరిమితంగా ఉన్నాయి. కానీ కాలుష్యం మాత్రం పెరిగిపోతోంది. మనం వాటి వాడకాన్ని తగ్గించలేమా..? కాలుష్యాన్ని తగ్గించే ఎలక్ట్రిక్ వాహనాలు, హైడ్రోజన్ ఆధారిత వాహనాలకు ప్రోత్సాహం లభించాలి" అని గడ్కరీ వ్యాఖ్యలు చేశారు. భారతదేశం శిలాజ ఇంధనాలపై ఏటా దాదాపు రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేస్తోంది. కేంద్ర మంత్రి ఇథనాల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోన్న సంగతి తెలిసిందే. ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా తయారుచేసిన తొలి ఫ్లెక్స్‌ఫ్యూయల్ కారును ఇప్పటికే నితిన్ గడ్కరీ ఆవిష్కరించారు. పెట్రోల్, ఇథనాల్‌ను కలిపి వినియోగించడాన్నే ఫ్లెక్స్‌ఫ్యూయల్ అని పిలుస్తారు. ఇది కాలుష్యాన్ని, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని మంత్రి పేర్కొన్నారు. దిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతోంది. మంగళవారం అతి తీవ్రస్థాయికి దిగజారింది బుధవారం ఉదయం కాస్త మెరుగుపడింది. ఇదిలాఉంటే.. గతంలోనూ ఆయన దిల్లీ కాలుష్యం గురించి మాట్లాడారు. "నేను రెండు లేదా మూడు రోజులు మాత్రమే దిల్లీలో ఉంటాను. ఇక్కడికి వచ్చినప్పుడు ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అని ఆలోచిస్తుంటా. నేను ముందే రిటర్న్ టికెట్లను బుక్ చేసుకుంటా" అని వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.



## రెండు కొత్త విమానయాన సంస్థలకు అనుమతి

**న్యూఢిల్లీ:** రెండు కొత్త విమానయాన సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి లభించింది. అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్‌కు విమానయాన మంత్రిత్వ శాఖ బుధవారం నో అబ్జెక్షన్ సర్టిఫికేట్లు (ఎన్వోసీ) మంజూరు చేసింది. దీంతో ఈ రెండు విమాన యాన సంస్థలతో పాటు ఇప్పటికే ఎన్వోసీ పొందిన శంఖ్ ఎయిర్ కూడా కొత్త ఏడాది నుంచి సేవలు ప్రారంభించనున్నాయి. పౌర విమానయాన మంత్రి కే రామ్మోహన్ నాయుడు ఈ విషయాన్ని బుధవారం వెల్లడించారు. 'భారత విమానయాన రంగంలోకి అడుగుపెట్టాలని ఆకాంక్షిస్తున్న కొత్త విమానయాన సంస్థలు శంఖ్ ఎయిర్, అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్‌ల బృందాలను గత వారం రోజులుగా కలవడం సంతోషంగా ఉంది. శంఖ్ ఎయిర్ ఇప్పటికే మంత్రిత్వ శాఖ నుంచి ఎన్వోసీ పొందింది. అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్ కూడా ఈ వారం ఎన్వోసీలు అందుకున్నాయి' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. కాగా, ఉత్తరప్రదేశ్ కేంద్రంగా శంఖ్ ఎయిర్ కార్యకలాపాలు నిర్వహించనున్నది. అల్ హింద్ ఎయిర్‌ను కేరళకు చెందిన అల్ హింద్ గ్రూప్ ప్రమోట్ చేస్తున్నది. ఈ రెండితోపాటు ఫ్లైఎక్స్‌ప్రెస్ కూడా 2026లో తొలుత దేశీయంగా విమానాలు నడిపేందుకు సిద్ధమయ్యాయి. మరోవైపు ప్రాంతీయ విమానయాన సంస్థ ఫ్లైబిగ్ అక్టోబర్‌లో విమాన సేవలను నిలిపివేసింది. దీంతో ప్రస్తుతం తొమ్మిది దేశీయ విమానయాన సంస్థలు పనిచేస్తున్నాయి. అయితే ఇండిగో, ఎయిర్ ఇండియా గ్రూప్‌కు చెందిన ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సంస్థల దేశీయ విమానయాన మార్కెట్ వాటా 90 శాతానికి పైగా ఉన్నది.



## తప్పతాగి రైలుపట్టాలపై ఆటో నిలిపి.. వందేభారత్‌కు త్రుటిలో తప్పిన ప్రమాదం

**ఇంటర్నెట్ డెస్క్:** కేరళలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. ట్రాక్‌పై ఓ ఆటో ఆగి ఉండడాన్ని గమనించిన లోకోపైలట్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రయాణికులకు ప్రాణాపాయం తప్పింది. తిరువనంతపురంలోని అకతుమురి హాల్ట్ స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం రాత్రి 10.10 గంటలకు అకతుమురి హాల్ట్ స్టేషన్‌ను వందేభారత్ రైలు దాటుతున్న సమయంలో రైల్వే ట్రాక్‌పై ఓ ఆటో ఆగి ఉండడాన్ని లోకోపైలట్ గుర్తించారు. వెంటనే అత్యవసర బ్రేకులు వేసి, రైలును ఆపివేశారు అయితే రైలు వేగంగా వస్తున్నందువల్ల ఆటోను ఢీకొనింది. అనంతరం ఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది, స్థానిక పోలీసులు ఆటోను పట్టాలపై నుంచి తొలగించారు. ట్రాక్ భద్రతను నిర్ధరించిన అనంతరం రాత్రి 11.15 గంటలకు వందే భారత్ సేవలు తిరిగి ప్రారంభమయ్యాయి. సుధి అనే ఆటో డ్రైవర్ మద్యం మత్తులో తన ఆటోను పట్టాలపై నిలిపివేసి, అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించామని పోలీసులు పేర్కొన్నారు. అతడిని అరెస్టు చేసి, విచారిస్తున్నామన్నారు.



# బీఆర్ఎస్ దెబ్బకు రేవంత్‌రెడ్డి ఎన్నికలంటెనే వణుకుతున్నడు

-మొదటిపేజీ తరువాయి

కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గెలిచిన వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. రేవంత్‌రెడ్డిని ఏకిపారేశారు. ఆయన ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన వారికి నా పక్షాన, బీఆర్ఎస్ పార్టీ పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు. ఈ గెలుపు మామూలు గెలుపు కాదు, అద్భుతమైన గెలుపు. ఓటమి భయంతో రేవంత్‌రెడ్డి కాలికి బలపం కట్టుకుని తిరిగినా ఫలితం దక్కలేదు. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రచారం చేయరు. కానీ ఓడిపోతామనే భయంతో రేవంత్‌రెడ్డి ఊరూరు తిరిగిండు. 'అందిరికీ బతుకమ్మ చీరలు ఇచ్చిన, ఆ చీరలు కట్టుకుని వచ్చి కాంగ్రెపోళ్లకు ఓటేయాలె' చిల్లర మాటలు మాట్లాడిండు. అయినా కూడా కాంగ్రెస్ పార్టీ భంగపడింది. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి 90 శాతం, వీలైతే 100 శాతం విజయాలు దక్కాలి. కానీ కాంగ్రెస్‌కు 64 శాతం ఫలితాలే వచ్చాయి. కాంగ్రెస్ 6 వేల సర్పంచ్ పదవులు గెలిస్తే, బీఆర్ఎస్ 4 వేల సర్పంచ్ పదవులు గెలుచుకుంది' అన్నారు.

'బీఆర్ఎస్ హయాంల 32 జిల్లాపరిషత్‌లు మనమే గెలిచినం. 10 డీసీసీబీలు, 10 డీసీఎంఎస్‌లు ఉంటే వంద శాతం మనమే గెలిచినం. సర్పంచ్ ఎన్నికల్లో 80 నుంచి 90 శాతం మనమే గెలిచినం. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా 35 నుంచి 40 శాతం బీఆర్ఎస్ సర్పంచ్‌లను గెలిపించింద్రు ప్రజలు. కాంగ్రెసోళ్లు పైసలు పంచి, సారా పంచి, గూండాగురి చేసినా గూడా బీఆర్ఎస్ పార్టీ నుంచి 4 వేల మంది సర్పంచ్‌లుగా గెలువడం మామూలు విషయం కాదు. రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ లేదు సచ్చిపోయింది అంటడు. కానీ నిద్రల గూడా బీఆర్ఎస్ పార్టీ గురించే కలువరిస్తడు. బీఆర్ఎస్ పార్టీ పేరు తీయకుండా, కేసీఆర్ పేరు తీయకుండా ఎప్పుడన్న మాట్లడుతడా రేవంత్‌రెడ్డి..? మల్ల మీదికెల్లి మేకపోతు గాంభీర్యం. ఓసారి



రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇగ బీఆర్ఎస్ పని అయిపోయింది. ఇక నుంచి ఆ పార్టీ విత్తనం కూడా మొలకెత్తనియ్యను అని శపథం చేసిండు. కానీ ఇప్పుడు రేవంత్‌రెడ్డి గుండెల నుంచి 4 వేల మంది బీఆర్ఎస్ సర్పంచులు మొలకెత్తింద్రు' అని వ్యాఖ్యానించారు.

'నీకు దమ్ముంటే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టు. కారు గుర్తులేని సర్పంచ్ ఎన్నికలల్లనే 4 వేల మంది గెలిచింద్రు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెడితే అండ్ల కారు గుర్తు ఉంటది. కారు గుర్తు అంటే కేసీఆర్ గుర్తు. జనం కారు గుర్తు మీద ఓట్లు గుద్దిగుద్ది సంపుతరు నిన్ను ఏమనుకుంటున్నవో. కారు గుర్తు ఉండే ఎన్నికలు పెట్టాలంటే కాంగ్రెస్ పార్టీకి భయం పట్టుకుంది. ఎన్నికలంటేనే రేవంత్‌రెడ్డి గడగడ వణుకుతున్నడు' అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.

**రేవంత్‌రెడ్డితోని ఫుట్‌బాల్ ఆడుకునే రోజులు దగ్గర్లనే ఉన్నయ్ : హరీశ్‌రావు**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ సర్పంచులు, వార్డు మెంబర్ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపైన, సీఎం రేవంత్‌రెడ్డి తీరుపైన నిప్పులు చెరిగారు. హరీశ్‌రావు ఇంకా ఏమన్నారంటే.. 'కాంగ్రెసోళ్లు ఒక్కటన్న మంచి పని చేసింద్రా. కానీ వందల కోట్లు ఖర్చుపెట్టి అందాల పోటీలు పెట్టిండు రేవంత్‌రెడ్డి. ఎవరికి పనికొస్తయ్ ఆ అందాల పోటీలు. వందల కోట్లు ఖర్చు పెట్టి ఫుట్‌బాల్ ఆడుతడు రేవంత్ రెడ్డి. నువ్వు ఫుట్‌బాల్ ఆడితే మాకేం వస్తది. నిన్ను ఫుట్ బాల్ ఆడే రోజులు దగ్గర్లనే ఉన్నయ్ రేవంత్‌రెడ్డీ. నువ్వు ఫుట్‌బాల్ ఆడుడు కాదు, నిన్ను ఫుట్‌బాల్ ఆడుతరు తెలంగాణ ప్రజలు. సింగరేణి పైసలు రూ.10 కోట్లు, సీఎస్ఆర్ పైసలు రూ.100 కోట్లు, గవర్నమెంట్ పైసలు రూ.5 కోట్లతోని స్టేడియంగట్టి ఈయన ఫుట్‌బాల్ ఆడుతడు. ఎవనిగ్గావలె ఈయన ఆట' అని మండిపడ్డారు. 'బీఆర్ఎస్ హయాంలో సింగరేణి పైసలతోని స్కూళ్లు కట్టినం. కాలేజీలు గట్టినం. పిల్లల చదువుల కోసం ఆలోచన చేసినం. ఇయ్యాల రేవంత్‌రెడ్డి ఖర్చుచేసిన ఆ డబ్బులుంటే కోటి రూపాయలకొక స్కూల్ కట్టొచ్చు. రోడ్లు వేయించొచ్చు. నువ్వు ఫుట్‌బాల్ కోసం ఖర్చు పెట్టుడు ఏంది..? నువ్వు ఫుట్ బాల్ ఆడుతందుకు వందల కోట్లు ఖర్చు పెడితే మా పిల్లలకు ఏమొస్తది..? మా ప్రజలకు ఏమొస్తది..? నీకు అందాల పోటీల మీదున్న ప్రేమ, ఫుట్‌బాల్ మీదున్న ప్రేమ మా రైతులకు ఎరువులు సరఫరా చేయడంపైన లేకపాయే' అని విమర్శించారు.

'మొన్నటిదాకా రైతులు వానల తడుసుకుంట యూరియా కోసం లైన్‌ల నిబడ్డరు. ఇప్పుడేమో యాప్‌లు, మ్యాప్‌లు అంటున్నరు. ఎవనికి గావాలె ఆ యాప్‌లు, మ్యాప్‌లు. కేసీఆర్ హయాంలో ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేసి నాలుగు బస్తాల యూరియా తెమ్మంటే తెచ్చి ఇంటిదగ్గర ఏసెటోళ్లు. ఇప్పుడు పొద్దుగాల్నే లేసి సద్దిగట్టుకుని వచ్చి లైన్‌ల నిలబడే గోస ఏంది..? పంట పండిస్తందుకు నీళ్లు, కరెంటు, ఎరువులు గావాలె. కానీ రేవంత్‌రెడ్డి యాప్‌లు, మ్యాప్‌లు అంటున్నడు. బీఆర్ఎస్ టైమ్‌ల చార్జీలు లేకుండా ఊళ్లల్లకే తెచ్చి ఎరువులు ఇచ్చినం. ఇప్పుడెందుకు అయితలేదు' అని ప్రశ్నించారు.

# కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి రానివ్వం

-మొదటిపేజీ తరువాయి

5 లక్షలు పెద్దగ్రామ సర్పంచులకు 10 లక్షలు నూతన సంవత్సరంలో ఇస్తాం. సర్పంచులు గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబందించిన ప్రణాళికలు సిద్దం చేయండి. ప్రతి ఇంటికి రేషన్ కార్డులు ఇస్తాం. గ్రామాల్లో ఎవరికైన అర్హులకు సంక్షేమ పథకాలు రాకుంటే పేర్లు ఇస్తే వారికి ఇస్తాం. ఇందిరమ్మ చీరలు మేం ఇస్తున్న సారె లాంటిది. చదువే జీవితాల్లో వెలుగు తెస్తుంది పిల్లలకు మంచి విద్యను అందిస్తాం. రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి అల్పహారం,నాణ్యమైన భోజనం అందిస్తాం. మార్చి 31 లోగా కేంద్రం నుంచి 3 వేల కోట్ల నిధులు గ్రామపంచాయితీలకు తీసుకోస్తా

కేసీఆర్ 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఇదేనా?. పదేళ్లు బీఆర్ఎస్ తెలంగాణకు అన్యాయం చేసింది. పాలమూరుకు వలస వచ్చి కేసీఆర్ ఎంపీ అయ్యాడు. కానీ, నీళ్ల కూడా ఇవ్వకుండా ఈ ప్రాంతాన్ని ఎండగట్టాడు. బీఆర్ఎస్ ఏ ప్రాజెక్టు పూర్తి చేయలేదు. వాళ్ల మంత్రులు, ఎమ్మెల్యేలు ఎన్నో పాపాలు చేశారు. లక్షా 80 వేల కోట్లు కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చి.. కమిషన్లు దండుకున్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు.

నన్ను జైలుకు పంపారు. నా కుటుంబాన్ని ఇబ్బందులు పెట్టారు. కేసీఆర్ ఆయన పాపాలకు ఆయనే పోతాడని..



నేనేమీ అనలేదు. అధికారంలోకి వచ్చాక నేను పగ రాజకీయాలు చేయలేదు. ఒక్క కేసు కూడా పెట్టలేదు. కక్ష సాధింపులకు పాల్పడలేదు. ప్రమాణస్వీకారం చేసిన రోజునే మంచం మీద నుంచి పడి మక్కెలిరగొట్టుకున్నాడు.

రెండేళ్ల నుంచి ఫాంహౌజ్‌నే కేసీఆర్ జైలుగా మార్చుకున్నారు. మొన్నే బయటకు వచ్చాడు. తోలు తీస్తానంటూ ఏదో మాట్లాడారు. రెండేళ్లు ఫామ్‌హౌజ్‌లో అదే పని చేశారా?.. మా సర్పంచ్‌ల దగ్గరికి రా ఎవరి తోలు తీస్తారో చూద్దాం. చింతకమడకలో చీరి చింతకు కడతారు. నేకేసీఆర్ చేయని పాపం అంటూ లేదు. సొంతల్లుడి ఫోన్‌నే ట్యాపింగ చేయించాడు. సొంత బిడ్డకే చీర పెట్టలేనోడు.. మాపై మాట్లాడతారా?. ఇన్ని ఎన్నికలు జరుగుతున్నా.. జనం బండకేసి కొడుతున్నా.. సిగ్గు రావడం లేదు. కేసీఆర్ ఉడత ఊపులకు భయపడేవాడిని కాదు నేను.

పండక్కి చెల్లెల్ని కూడా ఇంటికి పిలవలేనోడు కేటీఆర్. తండ్రి గాలికి సంపాదించిన వాటా పంచాల్సి వస్తుందని సొంత చెల్లినే మెడలు పట్టి బయటకు పంపించావ్. సొంత చెల్లికే సమాధానాలు చెప్పలేనోడు నాకే సవాల్ విసరుతాడా?.. కేటీఆర్ నువ్వెంత.. నీ స్థాయి ఎంత..? నీలా అమాయకుల్ని నేను మోసం చేయలేదు. అలాంటిది నేను నీకు భయపడతానా?.. హరీష్‌రావు ఆరడుగులు పెరిగిండు.. కానీ తలకాయే లేదు. నీ కండలు కరిగి.. తొలు మిగిలింది. నీకా నేను భయపడేది.

2029లో 80 శాతంపైగా సీట్లతో మళ్లీ అధికారంలోకి వస్తాం. రెండోసారి కాంగ్రెస్‌ను అధికారంలోకి తెస్తా.. ఇదే నా సవాల్. నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం కల్వకుంట్ల కుటుంబాన్ని, కేసీఆర్‌ను అధికారంలోకి రానివ్వను.. ఇదే నా శపథం. తండ్రీ కొడుకులు కల్లు కాంపౌండ్ మాటలు మాట్లాడొద్దు. సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు. పార్టీ ఆఫీసులో కాదు.. అసెంబ్లీకి రండి. నీళ్లు, నియామకాలు.. నిధులు.. వేటిపైన అయినా అసెంబ్లీలో చర్చకు నేను సిద్ధం. కూలిన కాళేశ్వరం.. ఫోన్ ట్యాపింగ్.. ఏ అంశంపైనా అయినా సరే చర్చిద్దాం. ఎన్నిరోజులు కావాలంటే అన్ని రోజులు చర్చ పెడతాం. మీరు సిద్ధమా? అని రేవంత్ అన్నారు.

# కాళేశ్వరంపై ఆశలు

**హైద్రాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు రాజకీయాలు నీళ్ల చుట్టూ తిరుగుతున్నాయి. గత ఆదివారం మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పై కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్య మంత్రి చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చర్చ కు దారి తీస్తూనే ఉన్నాయి. కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను మర్చిపోక ముందే.. ఆయన కుమారుడు రంగంలోకి వచ్చారు. ఈసారి ఏకంగా ఆయన కాళేశ్వరం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మంగళవారం సిరిసిల్లలో పర్యటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఆయన పరిపాలన మాఫియా మాదిరిగా ఉందని మండిపడ్డారు.. కెసిఆర్ పరిపాలన కాలంలో చేసిన మంచి పనులకు అనేక రకాలుగా రేవంత్ ప్రభుత్వం వక్ర భాష్యం చెబుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఇందుకోసం రేవంత్ ప్రభుత్వం చేయని పని లేదంటూ మండిపడ్డారు.2023 ఎన్నికల సమయంలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి సంబంధించి కాంగ్రెస్ నాయకులు కుట్రలు చేశారని కేటీఆర్ ఆరోపించారు. ఆ పథకం పై బాంబులు వేయడం వల్లే దెబ్బ తిన్నదని అనుమానించారు.. ఆ ప్రాంతంలో ఇసుక మాఫియా చెలరేగిపోతుందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్ డ్యాం ల మీద బాంబులు వేశారని మండిపడ్డారు. మానవ నిర్మిత అద్భుతమైన కట్టడాల మీద మానవ విధ్వంసం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పేరుపొందిన రాజేంద్ర సింగ్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలిస్తున్న తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. "ఇసుకను తరలించడానికి ప్రాజెక్టులకు రంధ్రాలు చేస్తున్నారు. అందులో బాంబులు పెట్టి పేల్చుతున్నారు. ఇసుకను దోచుకోవడానికి ప్రాజెక్టులు అడ్డుగా ఉన్నాయని భావించి.. కోట్ల రూపాయల ప్రజల సొమ్ముతో నిర్మించిన చెక్ డ్యాములను పడగొడుతున్నారు. భూగర్భ జలాల పెంపుదల కోసం మా ప్రభుత్వం అధికారంలో



ఉన్నప్పుడు చెక్ డ్యాములను నిర్మించాం. ఇసుక కోసం వాటిని కూల్చివేసి.. పొలాలను ఎడారులుగా మారుస్తున్నారు. ఈ పరిణామాలు తెలంగాణ రాష్ట్రానికి ఎంత మాత్రం మంచిది కాదు. వీటిని చూస్తూ ఊరుకోమని" కేటీఆర్ వ్యాఖ్యానించారు.కేటీఆర్ చేసిన వ్యాఖ్యల పట్ల కాంగ్రెస్ నాయకులు కూడా అదే స్థాయిలో సమాధానం చెప్పారు. గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసిందని ప్రశ్నించారు.. బాంబులతో పెట్టి కూల్చేస్తే కూలిపోయే స్థాయిలో కాళేశ్వరం ఉందా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పడ్డది చిన్న పర్రే అని.. రిపేర్ చేస్తే సరిపోతుంది అని కేటీఆర్ గతంలో అన్నారని.. ఇప్పుడేమో బాంబులు పెట్టి కూల్చేశారని ఆరోపిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఏదైనా ఒక మాట మీద కేటీఆర్ నిలబడాలని సూచించారు.

## కొత్త సర్పంచ్‌లకు తీపి కబురు..

కొడంగల్ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లకు తీపి కబురు చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం ఇకపై సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని ప్రకటించారు. పెద్ద గ్రామాలకు రూ.10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ.5 లక్షలు చొప్పున ప్రత్యేక అభివృద్ధి నిధిగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నిధులు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల జోక్యం లేకుండా నేరుగా గ్రామ పంచాయతీలకు అందుతాయని సీఎం స్పష్టం చేశారు. దీని ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని పేర్కొన్నారు. అలాగే గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. తన రాజకీయ ప్రయాణంలో కొడంగల్ ప్రజల సహకారాన్ని గుర్తు చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, "2009 నుంచి మీరు నన్ను మీ భుజాలపై మోశారు. మీ నమ్మకమే నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చింది" అని అన్నారు. కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. గ్రామాల్లో వివక్ష లేకుండా పాలన సాగాలని, పార్టీలు–పంతాలు పక్కన పెట్టి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సర్పంచ్‌లకు సూచించారు. గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సీఎం కోరారు. పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం ముందుకు సాగుతాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా గ్రామాలే దేశానికి వెన్నెముక అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## 'జీరో' పాఠశాలలు తాత్కాలికంగా మూసివేత

-మొదటిపేజీ తరువాయి

పరిధిలోనివే 2 వేలకుపైగా ఉన్నాయి. వాటిల్లో 1,441 చోట్ల పిల్లలు లేరు.... టీచర్ల పోస్టులు లేవు. మరో 600 పాఠశాలల్లో విద్యార్థులు లేరు....టీచర్ పోస్టులున్నాయి. ప్రస్తుతానికి 1,441 బడులను తాత్కాలికంగా మూసివేయనున్నారు. పాఠశాల విద్యా శాఖకు సంబంధించి ఈ 600 పాఠశాలలపై... అలాగే మిగతా శాఖల పరిధిలోని దాదాపు 200 జీరో బడులకు సంబంధించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. 'వాస్తవానికి తాత్కాలికంగా మూసివేత అని కూడా అనరాదు... ప్రస్తుతం పనిచేయడం లేదు(ఇన్ ఆపరేషనల్) అనే అనాలి. ఒకవేళ గ్రామస్థులు తమ పిల్లల్ని బడికి పంపిస్తామని...పాఠశాలలను తెరవాలని కోరితే వెంటనే అందుబాటులోకి తెస్తాం...టీచర్‌ను నియమిస్తాం' అని విద్యాశాఖ అధికారి ఒకరు తెలిపారు. మారుమూల శివారు తండాల్లో కూడా ప్రజలు కోరడంతో ప్రభుత్వం ఈసారి 200 వరకు పాఠశాలలను కొత్తగా ఏర్పాటు చేసిందని ఆయన గుర్తుచేశారు.

**ఇప్పుడెందుకు ఈ నిర్ణయమంటే...**

కేంద్ర విద్యాశాఖ ప్రతి విద్యా సంవత్సరం యూడైస్ పేరిట పాఠశాలలకు సంబంధించి పూర్తి సమాచారం సేకరిస్తుంది. ఆ గణాంకాల ఆధారంగానే రాష్ట్రాల వారీగా పాఠశాలల పనితీరు గ్రేడింగ్ సూచిక(పీజీఐ) ఇస్తుంది. అంటే పాఠశాలల సంఖ్య, పనిచేసే టీచర్లు, విద్యార్థుల సంఖ్య, జీరో పాఠశాలలు, విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తి తదితర ఎన్నో అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ స్కోర్ నిర్ణయమవుతుంది. జీరో పాఠశాలలు ఎక్కువగా ఉంటే స్కోర్ తగ్గుతుంది. అందుకే దాదాపు అన్ని రాష్ట్రాలు జీరో స్కూళ్లను యూడైస్ గణాంకాల్లో చూపడం లేదు. 2024–25 యూడైస్ ప్రకారం పశ్చిమ బెంగాల్‌లో 3,812 జీరో బడులు ఉండగా...తాజాగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌కు సమర్పించిన నివేదికలో వాటి సంఖ్య 1,571గా చూపింది. తెలంగాణ అగ్రస్థానంలో ఉన్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇక్కడా ఇతర రాష్ట్రాల విధానాన్ని పాటించాలని విద్యాశాఖ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. పాఠశాల విద్యా శాఖ పరిధిలో 2 వేలకు పైగా పాఠశాలలు ఉండగా, వాటిలో 1,441 చోట్ల విద్యార్థులు లేరు. ఉపాధ్యాయ పోస్టులు కూడా లేవు. మరో 600 పాఠశాలల్లో విద్యార్థులు లేకున్నా ఉపాధ్యాయ పోస్టులు ఉన్నాయి. ప్రస్తుతానికి 1,441 పాఠశాలలను తాత్కాలికంగా మూసివేయనున్నారు. మిగిలిన పాఠశాలలకు సంబంధించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఈ పాఠశాలలు పని చేయడం లేనందున తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. గ్రామస్థులు తమ పిల్లలను బడికి పంపిస్తామని కోరితే పాఠశాలలను తిరిగి తెరుస్తామని, ఉపాధ్యాయులను కూడా నియమిస్తామని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. మారుమూల శివారు తండాల్లో కూడా తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు ఈ ఏడాది 200 పాఠశాలలను కొత్తగా ఏర్పాటు చేసినట్లు అధికారులు గుర్తు చేస్తున్నారు.

## మెట్రో టేకోవర్ ప్లాన్ సిద్ధం!

**హైద్రాబాద్ :** హైదరాబాద్ వాసుల జీవననాడి, ప్రతి రోజూ లక్షల మందిని గమ్య స్థానాలకు చేర్చే హైదరాబాద్ మెట్రో రైలు చరిత్రలో ఒక భారీ మార్పు చోటు చేసుకోబోతోంది. ఇప్పటి వరకు పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్ పద్ధతిలో ఎల్ అండ్ టీ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ మెట్రో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి స్థాయిలో తన ఆధీనంలోకి తీసుకోవాలని సంచలన నిర్ణయం తీసుకుంది. కేవలం నిర్ణయం తీసుకోవడమే కాకుండా, ఈ ప్రక్రియను ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు పూర్తి చేయాలని గడువు విధించుకోవడం ఇప్పుడు నగరంలో హాట్‌టాపిక్‌గా మారింది. మెట్రో రైలు టేకోవర్ ప్రక్రియను అత్యంత ప్రతిష్టాత్మకమైనదిగా భావిస్తున్న ప్రభుత్వం దాన్ని మార్చి 31 నాటికి పూర్తి చేయాలని చూస్తోంది. ఈ భారీ బదిలీ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఇప్పటికే కార్యదర్శులు స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ ఇటీవల ఎల్ అండ్ టీ ఉన్నతాధికారులతో ఒక ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించి, ప్రాజెక్టు బదిలీలో ఎదురయ్యే సవాళ్లు, పరిష్కారాలపై లోతుగా చర్చించింది. ప్రభుత్వం లక్ష్యం స్పష్టంగా ఉంది. ఏప్రిల్1 నాటికి మెట్రో రైలు కార్యకలాపాలు ప్రభుత్వ పర్యవేక్షణలోకి వచ్చేలా సర్వ సిద్ధం చేయడం. ఆర్థిక, న్యాయ చిక్కులు లేకుండా ఐడీబీఐ కసరత్తు: వేల కోట్ల రూపాయల ప్రాజెక్టును ఒక ప్రైవేటు సంస్థ నుంచి ప్రభుత్వం తీసుకోవడం అనేది సామాన్యమైన విషయం కాదు. ఇందులో అనేక ఆర్థిక, న్యాయపరమైన మెలికలు ఉంటాయి. వీటికి పరిష్కరించడానికి ప్రభుత్వం ఐడీబీఐ సంస్థను ఫైనాన్స్, లీగల్ అడ్వైజర్‌గా నియమించింది. సమాచారం ప్రకారం ఐడీపీఐ సంస్థ ఇప్పటికే సమగ్రమైన నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందజేసింది. ఎల్ అండ్ టీ సంస్థకు ప్రభుత్వం ఎంత మొత్తం చెల్లించాలి, బకాయిల పరిస్థితి ఏంటీ, ఒప్పంద పత్రాల్లోని నిబంధనలు ఎలా ఉన్నాయి అనే అంశాలై ఈ నివేదికలో స్పష్టత ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ రిపోర్టు ఆధారంగానే హెచ్ఎంఆర్ఎల్, ఎల్ అండ్ టీ ప్రతినిధులు అంతిమ ఒప్పందాలపై సంతకాలు చేయనున్నారు. టెక్నికల్ కన్సల్టెంట్ నియామకం: ఇంజనీరింగ్‌అద్భుతంపై ఆడిట్ మెట్రో అనేది కేవలం రవాణా వ్యవస్థ మాత్రమే కాదు, అది ఒక సంక్లిష్టమైన సాంకేతిక వ్యవస్థ. నిర్మాణం నుంచి ఆపరేషన్స్ వరకు ప్రతి అడుగులోనూ సాంకేతికత కీలకం అందుకే మెట్రో ప్రాజెక్టు నిర్మాణ నాణ్యత, ప్రస్తుత నిర్వహణ తీరు, రైళ్ల ఆపరేషన్స్ వంటి కీలక అంశాలను అంచనా వేయడానికి ప్రభుత్వం క టెక్నికల్ కన్సల్టెంట్‌ను నియమించలని నిర్ణయించింది. ఈ నియామక ప్రక్రియ మరో వారం రోజుల్లో పూర్తికానుంది. ఈ కన్సల్టెంట్ ఇచ్చే సాంకేతిక నివేదిక, ఐడీబీఐ ఇచ్చిన ఆర్థిక నివేదికతో కలిపి మెట్రో టేకోవర్ ప్రక్రియకు ఒక పూర్తి స్థాయి రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తుంది. ప్రజలకు కలిగే ప్రయోజనం ఏంటీ? ప్రభుత్వ నిర్ణయం వెనుక లోతైన వ్యూహం కనిపిస్తోంది. మెట్రో పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి వస్తే టికెట్ ధరల నియంత్రణ, మెట్రో రెండో దశ విస్తరణ పనుల్లో వేగం, ఇతర ప్రజా రవాణా వ్యవస్థలతో మెట్రోను అనుసంధానించడం సులభతరం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

**సెకండ్ ఫేజ్ పై పెండింగ్**

దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ–ప్రైవేట్ భాగస్వామ్యం మోడల్‌లో నిర్మించిన హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించింది. హైదరాబాద్ మెట్రోను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలంటే సుమారు రూ.15,000 కోట్ల నుంచి రూ.18,000 కోట్ల వరకు నిధులు అవసరమని అంచనా. ప్రాజెక్టు అప్పులు, ఎల్ అండ్ టీ పెట్టుబడి, ఇతర నిర్వహణ ఖర్చులను లెక్కగడితే ఈ మొత్తం భారీగా ఉంటుంది.ఇప్పటికే రాష్ట్ర బడ్జెట్‌పై ఒత్తిడి ఉన్న సమయంలో , కేంద్ర ప్రభుత్వ సహాయం కోరాలా లేక విదేశీ రుణ సంస్థల ద్వారా నిధులు సమీకరించాలా అనే అంశంపై ఆర్థిక శాఖ కసరత్తు చేస్తోంది. మెట్రో ప్రాజెక్టు ప్రభుత్వ చేతుల్లోకి వస్తే, రెండో దశ విస్తరణ పనులు మరింత వేగవంతం అవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. విమానాశ్రయ మార్గం, పాతబస్తీ మెట్రో వంటి కీలక మార్గాల్లో నిర్ణయాలు తీసుకోవడం ప్రభుత్వానికి సులభతరం అవుతుంది. ప్రైవేట్ భాగస్వామి నిబంధనల అడ్డంకులు లేకుండా, ప్రభుత్వం సొంతంగా నిధులు కేటాయించి నగరం నలుమూలలా మెట్రోను విస్తరించే అవకాశం ఉంటుంది.హైదరాబాద్ మెట్రో స్వాధీనం అనేది కేవలం ఒక వ్యాపార లావాదేవీ మాత్రమే కాదు, ఇది నగర ప్రజా రవాణా ముఖచిత్రాన్ని మార్చే అతిపెద్ద నిర్ణయం. ఎల్ అండ్ టీ

# సర్వ రోగ నివారిణి నల్ల వెల్లుల్లి?



మన వంటింట్లో అల్లం వెల్లుల్లి పేస్ట్ లేనిదే ఏ కూర పూర్తి కాదు. వెల్లుల్లి అనగానే మనకు వెంటనే మెరిసే తెల్లటి రెబ్బలు గుర్తొస్తాయి. కానీ, ఇప్పుడు మార్కెట్లో 'నల్ల వెల్లుల్లి' అందరినీ ఆకర్షిస్తోంది. మన వంటింట్లో అల్లం వెల్లుల్లి పేస్ట్ లేనిదే ఏ కూర పూర్తి కాదు. వెల్లుల్లి అనగానే మనకు వెంటనే మెరిసే తెల్లటి రెబ్బలు గుర్తొస్తాయి. కానీ, ఇప్పుడు మార్కెట్లో 'నల్ల వెల్లుల్లి' అందరినీ ఆకర్షిస్తోంది. ఇది ఏదో కృత్రిమంగా రంగు వేసిన పదార్థం కాదు.. అలాగని ఇది ఒక కొత్త రకమైన మొక్క కూడా కాదు. మనం నిత్యం వాడే సాధారణ వెల్లుల్లి నుండే దీనిని తయారు చేస్తారు. దీని రంగు, రుచి, వాసన అన్నీ తెల్ల వెల్లుల్లికి భిన్నంగా ఉంటాయి. తెల్ల వెల్లుల్లిని కొన్ని వారాల పాటు నిర్దిష్టమైన ఉష్ణోగ్రత మరియు తేమ ఉన్న గదుల్లో ఉంచడం ద్వారా ఈ నల్ల వెల్లుల్లి తయారవుతుంది. దీనినే 'ఫర్మెంటేషన్' (పులియబెట్టడం) ప్రక్రియ అని అంటారు. ఈ సమయంలో వెల్లుల్లిలోని రసాయనాలు మారిపోవడంతో అవి నల్లగా మారుతాయి. తెల్ల వెల్లుల్లిలా ఘాటుగా ఉండదు. ఇది చాలా మెత్తగా, తీపి, పులుపు కలిసిన రుచితో ఉంటుంది. తిన్న తర్వాత నోటి నుండి వచ్చే ఆ ఘాటైన వెల్లుల్లి వాసన ఇందులో అస్సలు ఉండదు. తెల్ల వెల్లుల్లి కంటే నల్ల వెల్లుల్లిలో పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు రెండు రెట్లు ఎక్కువగా ఉంటాయి. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. తద్వారా గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో ఉండే యాంటీ కార్సినోజెనిక్ గుణాలు క్యాన్సర్ కణాల వృద్ధిని అడ్డుకుంటాయని పరిశోధనలు చెబుతున్నాయి. ఇన్ఫెక్షన్లు, అలర్జీల బారి నుండి శరీరాన్ని రక్షించడానికి ఇది ఒక సహజ సిద్ధమైన ఔషధంగా పనిచేస్తుంది. రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. దీనిని నేరుగా కూడా తినవచ్చు లేదా సాస్‌లు, సలాడ్లు మరియు పిజ్జాలపై టాపింగ్‌గా వాడుకోవచ్చు. విదేశాల్లో దీనిని సూప్‌లు, మాంసాహార వంటకాల్లో రుచి కోసం ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. మన దేశంలో కూడా దీని ప్రాముఖ్యత ఇప్పుడు నెమ్మదిగా పెరుగుతోంది. అమ్మమ్మల కాలం నుండి వెల్లుల్లిని ఔషధంగా వాడుతూనే ఉన్నాం. కానీ, ఇప్పుడు ఆధునిక టెక్నాలజీతో రూపుదిద్దుకున్న ఈ నల్ల వెల్లుల్లి మాత్రం 'సూపర్ ఫుడ్' గా గుర్తింపు పొందింది. కేవలం రుచి కోసం మాత్రమే కాకుండా, ఆరోగ్యం కోసం కూడా దీనిని డైట్‌లో చేర్చుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## ఇలా తయారు చేసిన పాలు తాగితే.. బంపర్ బెనిఫిట్స్..



చలికాలంలో చల్లటి వాతావరణం కారణంగా వేడివేడిగా మసాలా ఫుడ్స్ తినడం అంటే దాదాపుగా అందరూ ఇష్టపడుతుంటారు. టైమ్ దొరికితే చాలు.. వెచ్చగా కప్పుకుని హాయిగా పడుకుంటారు..ఇంతవరకు బాగానే ఉన్నా శీతాకాలంలో సీజనల్ వ్యాధులు దాడి చేసే అవకాశం ఎక్కువుంటుంది. అందుకే ఈ సీజన్ లో ఆహారంలో తగిన జాగ్రత్తలు అవసరం అంటున్నారు నిపుణులు. చల్లటి వాతావరణంలో రోగాలను దరిచేరకుండా ఉండేందుకు గోల్డెన్ మిల్క్ రోజు ఒక గ్లాసు తాగితే హెల్త్ కు ఎంతో మంచిదని చెబుతున్నారు. శీతాకాలంలో చల్లదనానికి శరీరం వేడిని త్వరగా కోల్పోతుంది. గోల్డెన్ మిల్క్(పసుపు పాలు) తాగడం వల్ల లోపలి నుండి వేడి పుట్టి, రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. వణుకు పుట్టించే చలిని తట్టుకునే శక్తిని ఇస్తుంది. ఈ సీజన్‌లో తరచూగా వచ్చే జలుబు, గొంతు నొప్పి, దగ్గు వంటి సమస్యలను తగ్గించడానికి పసుపులోని కర్కుమిన్ ఉపయోగపడ్తుంది. ఫ్లూ వంటి జ్వరాలను తగ్గించడానికి కూడా సహాయపడుతుంది. ఇది యాంటీవైరల్ కవచంలా పనిచేస్తుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.చలి తీవ్రత పెరిగినప్పుడు కీళ్ల నొప్పులు, వాతం ఎక్కువవుతాయి. పసుపులోని శక్తివంతమైన యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కండరాలు పట్టెయ్యకుండా సహాయపడుతుంది. కీళ్ల వాపును తగ్గించి, నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తుందని ఆయుర్వేదంలో చెప్పబడింది.చలిగాలి వల్ల చర్మం పొడిబారి ఇర్రిటేటింగ్ గా ఉంటుంది. పసుపు పాలలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వు, పసుపులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని లోపలి రిపేర్ చేసి తేమను కాపాడతాయి. చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. చలి ఎక్కువుంటే నిద్ర సరిగా పట్టదు. రాత్రి పడుకునే ముందు ఈ గోల్డ్ మిల్క్ ఒక్క గ్లాసు తాగితే, పాలలోని ట్రిప్టోఫాన్ అనే సహజమైన అమైనో యాసిడ్ మెదడును రిలాక్స్ చేస్తుంది. పసుపు శరీరం లో నొప్పులను తగ్గించి ఘాఢమైన నిద్రకు సహాయపడుతుంది.

# కలోంజి ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు




కలోంజి లేదా నల్ల జీలకర్ర గింజలు నల్లగా.. చూడటానికి పరిమాణంలో చిన్నగా ఉండవచ్చు.. కానీ దాని ప్రయోజనాలు అపారమైనవి. రోగనిరోధక శక్తిని పెంచడం నుండి గుండె, జీవక్రియ, వాపును నియంత్రించడం వరకు, ఇది శరీరానికి అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుస్తుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. మన వంటగదిలో ఎన్నో ఔషధ గుణాలు దాగున్న అనేక పదార్థాలు, దినుసులు ఉంటాయి.. అలాంటి వాటిలో.. కలోంజి (నల్ల జీలకర్ర లేదా నిగెల్లా గింజలు) ఒకటి.. కలోంజి శతాబ్దాలుగా ఆయుర్వేదంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాయి. ఇది అసాధారణంగా అనిపించినప్పటికీ, దానిలో దాగి ఉన్న ఔషధ గుణాలు దీనిని సూపర్‌ఫుడ్‌గా చేస్తాయి. హెల్త్‌లైన్ ప్రకారం, ఈ నల్ల గింజలలోని బయోయాక్టివ్ సమ్మేళనాలు, యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని అనేక తీవ్రమైన వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడతాయి. అలాగే.. కొలెస్ట్రాల్‌ను నియంత్రించడం నుండి రోగనిరోధక శక్తిని పెంచడం, మంటను తగ్గించడం వరకు దీని ప్రయోజనాలు ఉంటాయి. కలోంజి గింజల్లో లభించే సమ్మేళనాలు యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటాయి. కొన్ని శాస్త్రీయ అధ్యయనాలు సాధారణ మందులకు స్పందించని బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా నల్ల గింజలు ప్రభావవంతంగా ఉన్నాయని చూపించాయి. హెల్త్‌లైన్ ప్రకారం, సరైన మొత్తంలో తీసుకుంటే.. ఇది ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి, శరీరం రోగనిరోధక రక్షణను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. నల్లగా ఉండే కలోంజి గింజల్లో థైమోక్వినోన్, కార్వాక్రోల్, టి-అనెథోల్, 4-టెర్పినోల్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ సమ్మేళనాలు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడంలో సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ కణాలను దెబ్బతీస్తాయి.. క్యాన్సర్, గుండె జబ్బులు, అకాల వృద్ధాప్యం వంటి దీర్ఘకాలిక సమస్యలకు దారితీయవచ్చు. ఈ రాడికల్స్ వల్ల కలిగే ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి ఈ గింజలు సహాయపడతాయి. నల్ల జీలకర్రలోని కొన్ని సమ్మేళనాలు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించవచ్చని, కొన్ని సందర్భాల్లో వాటిని తొలగించవచ్చని అధ్యయనాలు చూపించాయి. దీని యాంటీఆక్సిడెంట్, బయోయాక్టివ్ సమ్మేళనాలు క్యాన్సర్ కణాల వ్యాప్తిని (మెటాస్టాసిస్) నెమ్మదిస్తాయి. భవిష్యత్తులో క్యాన్సర్ నివారణలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో దీర్ఘకాలికంగా వాపు అనేది మధుమేహం, గుండె జబ్బులు, ఆర్థరైటిస్ వంటి అనేక వ్యాధులకు మూల కారణం. నల్ల జీలకర్రలోని శోథ నిరోధక లక్షణాలు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. దీన్ని క్రమం తప్పకుండా.. మితంగా తీసుకోవడం వల్ల శరీరంలో కొనసాగుతున్న శోథ ప్రక్రియను నియంత్రించడంలో సహాయపడుతుంది. కలోంజీ కొలెస్ట్రాల్‌ను మాత్రమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను కూడా సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. కొన్ని పరిశోధనలు ఇది కాలేయ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుందని.. జీవక్రియ సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడుతుందని సూచిస్తున్నాయి. డయాబెటిస్ - ఫ్యాటీ లివర్ వంటి పరిస్థితులకు ఇది సహాయక ఆహారంగా కూడా పనిచేస్తుంది. మీరు నల్ల జీలకర్ర గింజలను కూరగాయలు, పప్పులు, సలాడ్లు లేదా పిండితో కలిపి తినవచ్చు. కొంతమంది ఉదయం ఖాళీ కడుపుతో విత్తనాలను నమలడం లేదా దాని నూనెను తీసుకోవడం కూడా చేస్తారు. రాత్రి పూట నీటిలో నానబెట్టి.. ఉదయాన్నే తినవచ్చు.. అలాగే.. ఆ నీటిని తాగవచ్చు.. అయితే, మరేదైనా పదార్థాల మాదిరిగానే, దీనిని మితంగా, అవసరమైతే వైద్యుడి సలహా మేరకు తీసుకోవడం మంచిది.

# ఆరోగ్యానికి ఏ నూనె మంచిది?



కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్ వర్సెస్ హాట్ ప్రెస్డ్ ఆయిల్.. ఈ రోజుల్లో కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్ బాగా ప్రాచుర్యం పొందింది. కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్ ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు. ఆరోగ్యంగా ఉండటానికి, మీరు నూనెను తెలివిగా ఎంచుకోవాలి. మీరు తీసుకునే నూనె మీ ఆరోగ్యాన్ని నేరుగా ప్రభావితం చేస్తుంది. అందువల్ల, మితంగా ఆరోగ్యకరమైన నూనెను మాత్రమే ఉపయోగించడం ప్రయోజనకరం. మార్కెట్లో మీరు రెండు రకాల నూనెలను చూసి ఉంటారు. కోల్డ్-ప్రెస్డ్ - హాట్-ప్రెస్డ్. ఇప్పటివరకు, చాలా మంది మార్కెట్ నుండి సాధారణ నూనెను కొన్నారు. లేదంటే మిల్లు నుండి తీయించిన నూనెను డి ఉంటారు. అయితే, ఈ రోజుల్లో, ఆరోగ్య స్పృహ ఉన్న వినియోగదారులు కోల్డ్-ప్రెస్డ్ నూనెను ఉపయోగించడం ప్రారంభించారు. ఇది సాధారణ నూనె కంటే చాలా ఖరీదైనది. కోల్డ్-ప్రెస్డ్ ఆయిల్ - హాట్-ప్రెస్డ్ ఆయిల్ మధ్య తేడా, ఏ నూనె మంచిది అని మీరు తెలుసుకోవాలి..! సాధారంగా నూనెను తీయడానికి రెండు పద్ధతులు ఉన్నాయి. కోల్డ్-ప్రెస్డ్ - హాట్-ప్రెస్డ్. ఒక పద్ధతి విత్తనాలను వేడి చేసే శక్తితో చూర్ణం చేయడం ద్వారా నూనెను తీస్తారు. మరొక పద్ధతి వేడి లేకుండా సున్నితమైన ఒత్తిడితో విత్తనాలను పదే పదే నొక్కడం ద్వారా నూనెను తీస్తారు. ఈ నూనె సాధారణ నూనె కంటే ఖరీదైనది. కోల్డ్ ప్రెస్డ్ ప్రక్రియలో, వేరుశెనగలు, ఆలివ్‌లు, సోయాబీన్స్, పొద్దుతిరుగుడు పువ్వులు, బాదం, నువ్వులు, ఇతర విత్తనాలను సహజ పద్ధతులను ఉపయోగించి రుబ్బుతారు. ఈ ప్రక్రియలో, నూనె బయటకు రావడం ప్రారంభించే వరకు విత్తనాలను చాలా తక్కువ వేడి వద్ద రుబ్బుతారు. దీని ప్రత్యేకత ఏమిటంటే నూనెలోని అన్ని పోషక అంశాలు చెక్కుచెదరకుండా ఉంటాయి. కోల్డ్ ప్రెస్డ్ నూనెలో సాధారణ నూనె కంటే ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లతో పాటు విటమిన్ సి, ఇ, కె ఎక్కువగా ఉంటాయి. అందుకే కోల్డ్ ప్రెస్డ్ నూనె మరింత ఆరోగ్యకరమైనదిగా భావిస్తారు. మరోవైపు, వేడి-ఒత్తిడి చేసిన నూనెను అధిక ఉష్ణోగ్రత వద్ద వేడి చేయడం ద్వారా తీస్తారు. హైడ్రాలిక్ ప్రెస్ ఉపయోగించి విత్తనాలను నొక్కడం ద్వారా నూనెను తీస్తారు. ఈ నూనెను ఫిల్టర్ చేసి మీకు అందిస్తారు. వేడి-ఒత్తిడి చేసిన నూనెను మరింత త్వరగా, ఎక్కువ పరిమాణంలో తీస్తారు. కానీ వేడి నూనెలోని పోషకాలను నాశనం చేస్తుందంటున్నారు నిపుణులు. అందువల్ల, ఈ నూనె కోల్డ్-ఒత్తిడి చేసిన నూనె వలె ఆరోగ్యకరమైనది కాదంటున్నారు. ఆరోగ్యం విషయానికి వస్తే, కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్ మంచిది. ఈ నూనెలో విటమిన్లు మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. మరోవైపు, హాట్ ప్రెస్డ్ ఆయిల్ పోషకాలను నాశనం చేస్తుంది. ఇది శరీరానికి తక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. హాట్ ప్రెస్డ్ ఆయిల్‌ను మరింత శుద్ధి చేస్తే, అది మరింత హానికరంగా మారుతుంది. అందువల్ల, నూనెను తీసుకునేటప్పుడు, శరీరానికి దాని ప్రయోజనాలు అందేలా చూసుకోవడానికి కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్‌ను మాత్రమే తీసుకోండి. పరిమిత పరిమాణంలో నూనెను వాడండి.

# టమోటాలు ఎక్కువగా తింటున్నారా?



టమోటాలను చాలా మంది ఇష్టంగా తింటారు.. కూరగా అలాగా చట్నీగా తింటారు.. అలాగే.. పప్పుతోపాటు అనేక రకాల వంటల్లో టామాటాలను వేస్తారు.. ఇవి కూర రుచిని మరింత పెంచుతాయి.. అయితే.. టమోటాలు అధికంగా తీసుకోవడం వల్ల మీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని, కొన్ని ఆరోగ్య సంబంధిత సమస్యలను ఎదుర్కోవలసి రావచ్చని హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.. టమోటాలు పోషకాలతో నిండి ఉంటాయి. టమోటాల్లోని విటమిన్లు, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడతాయి.. కానీ టామాటలను ఎక్కువగా తీసుకోవడం వల్ల మీ ఆరోగ్యంపై సానుకూల ప్రభావాలకు బదులుగా ప్రతికూల ప్రభావాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు.. అదుకే.. కొంతమంది టమోటాలను నివారించాలని కూడా సలహా ఇస్తారు. ఎక్కువ టమోటాలు తినడం వల్ల పేగు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఆమ్లత్వం - ఉబ్బరం వంటి కడుపు సమస్యలను నివారించడానికి.. పరిమితుల్లో టమోటాలు తినాలని సూచిస్తున్నారు. టమోటాలు ఎక్కువగా తినే వ్యక్తులు ఇరిటబుల్ బవల్ సిండ్రోమ్ లక్షణాలను అనుభవించవచ్చు. ఇంకా, టమోటాలు ఆమ్లత్వం, గుండెల్లో మంట వంటి సమస్యలను కూడా కలిగిస్తాయి. మీకు ఇరిటబుల్ బవల్ సిండ్రోమ్ ఉంటే, మీరు టమోటాలు తినకుండా ఉండాలి. మీకు ఎసిడిటీ, గుండెల్లో మంట ఉంటే టమోటాలు తినకుండా ఉండటం కూడా మంచిది. వాస్తవానికి టమోటాలు ఆమ్ల స్వభావం కలిగి ఉంటాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, టమోటాలను పెద్ద పరిమాణంలో తీసుకోవడం వల్ల మూత్రాశయ చికాకు వస్తుంది. మీరు అలాంటి సమస్యలతో బాధపడకూడదనుకుంటే, టమోటాలను ఎక్కువగా తినడం మానుకోండి.. లేకుంటే మీరు తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుంది. టమోటాలు సరైన పరిమాణంలో, సరైన పద్ధతిలో తీసుకుంటేనే అవి మీ ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటాయి.టమోటా గింజలు కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని పెంచుతాయి. అందుకే కిడ్నీలో రాళ్లు ఉన్నవారు టమోటాలకు దూరంగా ఉండటం మంచిది. ఇంకా, పెద్ద మొత్తంలో టమోటాలు తినడం వల్ల అలెర్జీ ప్రతిచర్యలు కూడా వస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. అయితే.. ఏదైనా మితంగా తీసుకుంటే మంచిదని.. ఎక్కువగా తీసుకుంటే హాని తప్పదంటూ పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు.. ఏమైనా అనారోగ్య సమస్యలుంటే వైద్యులను సంప్రదించడం మంచిది.

# ప్రజాపాలనలో రిటైర్డ్ ఉద్యోగుల దుస్థితి దుర్భరం

**ప్రాణాలు పోతున్న పైకం అందించడంలో ప్రభుత్వం విఫలం.**

**రిటైర్డ్ బెనిఫిట్స్ ని ఏక కాలంలో చెల్లించాలి.**

**జిల్లా పరిషత్ తొలి ఛైర్ పర్సన్ దావ వసంత**



**జగిత్యాల :** ప్రజాపాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రిటైర్డ్ ఉద్యోగుల పరిస్థితి అత్యంత దుర్భరంగా మారిందని జిల్లా పరిషత్ తొలి ఛైర్ పర్సన్ దావ వసంత -సురేష్ విమర్శించారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2024 ఏప్రిల్ నుండి రిటైర్డ్ అయినా ఉద్యోగుల బెనిఫిట్స్ బకాయిలను విడుదల చెయ్యాలని కోరుతూ స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టగా, ఈ దీక్ష కు వసంత సంఘీభావం తెలిపారు. అనంతరం వసంత మాట్లాడుతూ గత ఏడాది మార్చి తర్వాత రిటైర్డ్ అయిన ఉద్యోగుల పరిస్థితి దుఃఖపూరితంగా మారిందన్నారు. గత 20 నెలలుగా రాష్ట్రంలో 14 వేల మంది ఉద్యోగులు పదవి విరమణ చేసిన వాళ్లకు రావాల్సిన గ్రట్యూటీ, కమ్యూటెడ్ పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్, లీవ్ ఎన్కాష్ మెంట్ లాంటి ప్రజయోజనాలు అందక రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వసంత ఆవేదన వ్యక్తం చేశారు. జీవితాంతం కష్టపడి రిటైర్డ్ బెనిఫిట్స్ మీద ఆశలు పెట్టుకున్న ఉద్యోగులకు ప్రభుత్వ వైఖరి శాపంగా మారిందని విమర్శించారు. ఆర్థిక వెసులుబాటు లేక మానసికంగా కుంగిపోయి, రోగాలపాలై, సరైన వైద్య సేవలు అందక గడిచిన 20 నెలల్లో సుమారు 35 మరణించారాని, ఈ రిటైర్డ్ ఉద్యోగుల మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. అధికారంలోకి వచ్చేందుకు అడ్డు అదుపు లేని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ప్రయోజనాలు అందించక కాలయాపన చెయ్యడం ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి అసమర్థతకు నిదర్శనం అన్నారు. ఆరు నెలల్లో అమలు చేస్తామన్నా పీఆర్సి రెండేళ్లు గడిచిన ఊసేత్తక పోవడం వెనుక అంతర్యం ఏంటని వసంత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బెనిఫిట్స్ అందక ఉద్యోగులు మనోవేదన తో ఓ వైపు మరణిస్తుంటే, వంద కోట్లతో మెస్సి మ్యాచ్, మిస్ వరల్డ్ పేరుతో ప్రజాధనం వృధా చేస్తూ పాలన చేతగాని సీఎం ప్రజలు, ఉద్యోగుల జీవితాలతో సీఎం రేవంత్ రెడ్డి చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలు అమలు చెయ్యలేదని 420 హామీలతో తెలంగాణ సమాజాన్ని కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. ఉద్యోగ విరమణ తర్వాత హాయిగా పిల్లలతో కాలక్షేపం చెయ్యాల్సిన ఉద్యోగులను ఇలా రోడ్డున పడేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ,సీఎం రేవంత్ రెడ్డికి రిటర్డ్ ఉద్యోగుల ఉసురు తాగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు వచ్చే ప్రయోజనాలు ఏక మొత్తంగా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వసంత డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ సమస్యలను బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాడుతామని బిఆర్ఎస్ పార్టీ పక్షాన అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆయిలనేని నరేందర్ రావు, ట్రెజరర్ లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రెటరీ ఎన్నం రాంరెడ్డి, కో శాఖ అధికారి లక్ష్మి నారాయణ,బీఆర్ఎస్ నాయకులు శీలం ప్రవీణ్, బుర్ర ప్రవీణ్ గౌడ్ ,అనురాధ, బాలే చందు, వెంకట్, రిటైర్డ్ ఎంప్లాయిస్ తదితరులు ఉన్నారు.

# అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)
# 14వ జాతీయమహా సభను జయప్రదం చేయండి

**ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి వెల్లడి**

**ధర్మఘంట, డిసెంబర్ 24, సూర్యాపేట ప్రతినిధి:**




అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) 14వ జాతీయ మహాసభల సందర్భంగా 2026 జనవరి 25న హైదరాబాద్ లోని ఎన్టీఆర్ గ్రౌండ్స్ లో జరిగే భారీ బహిరంగ సభకు మహిళ లోకం తరలిరావాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహ రెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఐద్వా ఆల్ ఇండియా మహాసభలు జరుగుతున్నాయని, 2026 జనవరి 25న హైదరాబాద్ మహానగరంలోని ఎన్టీఆర్ గార్డెన్స్ లో లక్షలాదిమందితో బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభ విజయవంతానికి మహిళలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. నాలుగు రోజుల పాటు హైదరాబాద్ లో జరిగే ఈ మహాసభల్లో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చించి, భవిష్యత్ కర్తవ్యాలను రూపొందిస్తామన్నారు. జాతీయ సంఘమైన ఐద్వా మహిళల హక్కులు, విద్య, బాల్య వివాహాల నిషేధం, ఆస్తి హక్కు చట్టం, వరకట్న వేధింపుల నిరోధానికి ఐపిసి 498 ఏ సెక్షన్, కేంద్ర,రాష్ట్ర మహిళా కమిషన్, గృహహింస నిరోధక చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం, స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్ అమలు వంటి అనేక సమస్యలపై దేశవ్యాప్తంగా ఐద్వా అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. రాష్ట్రంలో చీప్ లిక్కర్ ప్రవేశపెట్టడానికి వ్యతిరేకిస్తూ పోరాడి దానిని నిలవరించడంతోపాటు, లక్షల సంఖ్యలో ఉన్న ఇంటి పని వారిని సంఘటిత పరిచి స్నేహ ఇంటివారుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిందన్నారు. కనీస వేతన చట్టం, పని హక్కు, ఆహార భద్రత, మద్యం, ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రతిష్ట తదితర అంశాలపై వేలాదిమంది మహిళలను పోరాడి అనేక హక్కులు సాధించిందన్నారు. మహిళలపై రోజురోజుకు పెరుగుతున్న హింస, అభద్రత, నిరుద్యోగం, తగ్గుతున్న స్త్రీ పురుష నిష్పత్తి, విద్య, వైద్యం, నిత్యవసర ధరలు వంటి సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 12 సంవత్సరాల కాలంలో మహిళలు, మైనార్టీలు, దళితులు, అట్టడుగు వర్గాలకు భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా మహిళలపై, యువతులపై వేధింపులు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయి అన్నారు. ఢిల్లీలో నిర్భయ ఘటన, జమ్మూ కాశ్మీర్ లో కతువా ఘటన, మణిపూర్లో రావణ కాస్తంలో జరుగుతున్న హింస బిజెపి పరిపాలనకు నిదర్శనంగా ఉందన్నారు.


# చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**జిల్లా రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్**



**మహబూబాబాద్ :** వినియోగ దారులు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ అన్నారు. బుధవారం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించు కుని జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా త్వరితగతిన సమర్థవంతంగా కేసుల పరిష్కారం అనే అంశంపై చర్చించారు. వినియోగదారుల చట్టాలపై ప్రజల్లో విస్తృత చైతన్యం తీసుకు రావాలని పౌరసరఫరాల శాఖ, తూనికలు,కొలతల శాఖ అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే న్యాయం జరిగేందుకు జాతీయ వినియోగదారుల సంస్థ పనిచేస్తుందని, "డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా త్వరితగతిన, సమర్ధ వంతంగా కేసుల పరిష్కారం అవుతుందని, డిజిటల్ న్యాయ వ్యవస్థలు సాంకేతికత మరియు వినూత్న పద్ధతులను ఏకీకృతం చేయడం ద్వారా సామర్థ్యాన్ని పెంచి, కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేస్తూ న్యాయ రంగాన్ని రూపాంతరం చెందిస్తున్నాయన్నారు. డిజిటల్ న్యాయంలో సాంకేతికత పాత్రఃడిజిటల్ న్యాయం న్యాయ ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎ ఐ), మెషిన్ లెర్నింగ్ (ఎం ఎల్) మరియు ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిషన్ (ఓ సి ఆర్) వంటి వివిధ సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించుకుంటుంది. ఈ సాంకేతికతలు కేసు నిర్వహణ, చట్టపరమైన పరిశోధన మరియు డాక్యుమెంటేషన్ నూ ఆటోమేట్ చేయడంలో సహాయ పడతాయి, కేసు పరిష్కారానికి అవసరమైన సమయాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. ఉదాహరణకు, ఏ ఐ సంభావ్య జాప్యాలను అంచనా వేయగలదు మరియు సంబంధిత తీర్పులను సంగ్రహించడం ద్వారా సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడంలో న్యాయమూర్తులకు సహాయపడుతుందని అన్నారు. డిజిటల్ న్యాయ వ్యవస్థల ప్రయోజనాలు,పెరిగిన సామర్థ్యం డిజిటల్ సాధనాలు సాధారణ పనులను ఆటోమేట్ చేయడం ద్వారా కేసుల వేగవంతమైన ప్రాసెసింగ్ను సులభతరం చేస్తాయి, ఇది న్యాయ నిపుణులు మరింత సంక్లిష్టమైన సమస్యలపై దృష్టి పెట్టడానికి వీలు కల్పిస్తుంది. ఇది కేసులు పెండింగ్లను తగ్గించడానికి మరియు వేగవంతమైన పరిష్కారాలకు దారితీస్తుందని అన్నారు. యాక్సెసిబిలిటీ, వర్చువల్ కోర్టులు మరియు ఆన్లైన్ ప్లాట్ఫారమ్లు న్యాయ వ్యవస్థను ప్రజలకు మరింత అందుబాటులోకి తెస్తాయి. వ్యక్తులు ఎక్కడి నుండైనా కేసులు దాఖలు చేయవచ్చు, విచారణలకు హాజరు కావచ్చు మరియు చట్టపరమైన సమాచారాన్ని యాక్సెస్ చేయవచ్చు, తద్వారా భౌగోళిక అడ్డంకులను తొలగించవచ్చని అన్నారు. పారదర్శకత , డిజిటల్ న్యాయం కోర్టు కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేయడం మరియు కేసు రికార్డులను డిజిటలైజేషన్ చేయడం ద్వారా పారదర్శకతను ప్రోత్సహిస్తుంది. ఈ బహిరంగత న్యాయ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని పెంపొందించడంలో సహాయపడుతుందన్నారు. ఖర్చు-సమర్థత , భౌతిక మౌలిక సదుపాయాలు మరియు వ్యక్తిగత విచారణల అవసరాన్ని తగ్గించడం ద్వారా, డిజిటల్ న్యాయ వ్యవస్థలు కోర్టులు మరియు న్యాయవాదులకు ఒకే విధంగా కార్యాచరణ ఖర్చులను తగ్గించగలవని అన్నారు.కేసులను సమర్ధ వంతంగా, త్వరగా పరిష్కరించడానికి న్యాయ వ్యవస్థలో డిజిటల్ టెక్నాలజీల ఏకీకరణ చాలా అవసరం. అధికార పరిధులు ఈ ఆవిష్కరణలను కొనసాగిస్తున్నందున, మరింత ప్రాప్యత, పారదర్శకత మరియు ప్రభావవంతమైన న్యాయ వ్యవస్థకు అవకాశం మరింతగా అందుబాటులోకి వస్తుందని డిజిటల్ న్యాయం యొక్క కొనసాగుతున్న పరిణామం చట్టం మరియు పాలన యొక్క భవిష్యత్తును రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశానికి హాజరైన జిల్లా అధ్యక్షులు ఇంజమూరి సుధాకర్, కల్లూరి ప్రభాకర్ రావు, తదితరులు వినియోగదారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ రమేష్, ఎల్డిఎం యాదగిరి, ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేంద్ర, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, సభ్యులు ఎస్కే జానీ, తదితరులు పాల్గొన్నారు.

## దయ, మానవత్వానికి నిదర్శనం
## - (యూసిడి) రాజేంద్రనగర్ - డీపీఓ ఆడోతు స్వాతి



**ధర్మఘంట, డిసెంబర్ 24, హైదరాబాద్**

రోడ్డు పక్కన అనాథగా ఉన్న మానసిక వికలాంగ వృద్ధుడికి పునర్జన్మ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో మానవత్వం మరోసారి మిన్నంటింది. రాజేంద్రనగర్ పరిధిలోని పిల్లర్ నెంబర్%-%201 వద్ద రోడ్డు పక్కన అనాథగా, మానసికంగా అశక్తుడై, ఆకలి - చలి మధ్య నిస్సహాయ స్థితిలో ఉన్న ఒక వృద్ధుడిని అధికారులు రక్షించి, మానవతా విలువలకు అద్దం పట్టారు. సమాచారం అందిన వెంటనే రాజేంద్రనగర్ అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ (యూసిడి) విభాగం డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆడోతు స్వాతి ఆధ్వర్యంలో, అత్తాపూర్ ట్రాఫిక్ సీఐతో పాటు లా అండ్ ఆర్డర్ పోలీసుల సమన్వయంతో వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. రోడ్డుపై నిద్రిస్తున్న వృద్ధుడిని సురక్షితంగా తరలించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన అనంతరం మానసికంగా అశక్తుల సంరక్షణ కోసం ప్రత్యేకంగా పనిచేస్తున్న అమ్మ నాన్న ఆనంద ఆశ్రమంకు చేర్పించారు. ఆశ్రమంలో ఆ వృద్ధుడికి అవసరమైన భోజనం, మందులు, వైద్య సేవలు, పరిశుభ్రతతో కూడిన సంరక్షణను సమయానుకూలంగా అందిస్తున్నారని అధికారులు తెలిపారు. కుటుంబం, బంధువులు ఎవరు లేని స్థితిలో రోడ్డుపై జీవితం గడుపుతున్న అనేక మంది వృద్ధులకు ఇటువంటి చర్యలు ఒక కొత్త ఆశను కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి పౌరుడికి గౌరవప్రదమైన జీవితం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యంగా అనాథలు, వృద్ధులు, మానసిక వికలాంగుల విషయంలో సమాజం బాధ్యతగా ముందుకు రావాలని ఆడోతు స్వాతి తెలిపారు. "మన చుట్టూ ఉన్న నిస్సహాయుల పట్ల స్పందించడమే నిజమైన మానవత్వం. ఒకరి జీవితంలో వెలుగు నింపగలిగితే అదే గొప్ప సేవ" అని ఆమె అన్నారు. ఈ ఘటన నగరంలో మానవీయ విలువలను మరింత బలపరుస్తూ, సమాజానికి ఒక బలమైన సందేశాన్ని ఇస్తోంది. రోడ్డుపై అనాథగా ఉన్న వృద్ధుడికి ఇప్పుడు భద్రత, భరోసా, సంరక్షణ లభించడం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

## రియల్ ఎస్టేట్స్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**టీ ఆర్ ఏ జిల్లా అధ్యక్షులుగా పంతంగి వీరస్వామి గౌడ్**

**తెలంగాణ రాష్ట్ర రియల్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్.**

**ధర్మఘంట, డిసెంబర్ 24, సూర్యాపేట ప్రతినిధి:**



తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సమీక్షించి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్ కోరారు. బుధవారం హైదరాబాదులోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంతోమంది రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ఆధారపడి ఎన్నో కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయని చెప్పారు. రియల్ ఎస్టేట్స్ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు తమ సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమిస్తామని చెప్పుకొచ్చారు. రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ తమ యూనియన్ లో విలీనమైందని ప్రకటించారు. సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా సూర్యాపేట పట్టణానికి చెందిన పంతంగి వీరస్వామి గౌడ్ పట్టణ అధ్యక్షులుగా జలగం సత్యం గౌడ్ లను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ గౌడ్ ను వారు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, ఆకుల మారయ్య గౌడ్, అయితగాని, మల్లయ్య గౌడ్, రాపర్తి జానయ్య గౌడ్, సారగండ్ల కోటీషు, పట్టేటి కిరణ్, తదితరులు ఉన్నారు.

## పోలీసు అధికారుల నెలవారి సమీక్షా సమావేశం

**జిల్లా పోలీసు కార్యాలయం నందు ఎస్పి నరసింహ ఐపీఎస్**




**ధర్మఘంట, డిసెంబర్ 24, సూర్యాపేట ప్రతినిధి:**




జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారి సమీక్ష సమావేశం వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి నరసింహ మాట్లాడుతూ ఈ సంవత్సరం అందరూ బాగా పని చేశారు, రాబోవు రోజుల్లో కూడా ఇలాగే ప్రజల మద్దతు పొందేలా పని చేయాలని కోరారు. కేసులు, పిర్యాదులు పెండింగ్ లేకుండా పని చేయాలని, నాణ్యమైన దర్యాప్తు చేయాలి, పిర్యాదులపై త్వరగా స్పందించాలి అని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు. నూతన సంవత్సర వేడుకలకు పటిష్ట బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు. ఎక్కడ కూడా గొడవలు జరగకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. పెట్రోలింగ్ చేయాలని అన్నారు. బహిరంగంగా మద్యం తాగితే కేసులు నమోదు చేయాలి. బాణాసంచా, డీజేలు నిషేధించాలి అని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో సిబ్బంది బాగా పనిచేశారని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## బలహీన రూపాయి ప్రభావం..
## ధరలు పెంచిన మెర్సిడెస్ బెంజ్



దేశంలోని ప్రీమియం విదేశీ కార్ల తయారీ కంపెనీలు వరుసగా ధరల పెంపును ప్రకటిస్తున్నాయి. ఇటీవలే బీఎండబ్ల్యూ పెంపు నిర్ణయం తీసుకోగా, మరో లగ్జరీ కార్ల తయారీ కంపెనీ మెర్సిడెస్ బెంజ్ కూడా తమ కార్ల ధరలు పెంచుతున్నామని స్పష్టం చేసింది. ఇటీవలి పరిణామాల మధ్య యూరోతో పోలిస్తే భారత కరెన్సీ రూపాయి మారకం విలువ క్షీణించడం వల్ల దిగుమతులు, సరఫరా, ఇతర ఖర్చులు పెరిగాయని, ఆ భారాన్ని అధిగమించేందుకు వచ్చే ఏడాదిలో దశల వారీగా ప్రతి త్రైమాసికానికి ఒకసారి ధరలు పెంచుతామని కంపెనీ ఎండీ, సీఈఓ సంతోష్ అయ్యార్ తెలిపారు. జనవరి 1 నుంచి మొదటి దశలో భాగంగా అన్ని మోడళ్లపై 2 శాతం వరకు పెంపు ఉండనుంది. 2025లో యూరో-రూపాయి మారకపు రేటు నిలకడగా రూ. 100 మార్కు కంటే ఎక్కువగా ఉండటం, ఇది చారిత్రక సగటుల కంటే గణనీయంగా ఎక్కువ కావడం వంటి విదేశీ మారకపు సవాళ్లు ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని కంపెనీ పేర్కొంది.వచ్చే ఏడాది ప్రతి త్రైమాసికంలో ధరల పెంపు గురించి ఆలోచిస్తున్నాం. 18 నెలల క్రితం యూరోకు రూ. 89 ఉండేది. ఇప్పుడు రూ. 104-105కి చేరింది. అంటే 15-18 శాతం క్షీణత. జనవరిలో పెంపు తర్వాత కూడా 10-15 శాతం అంతరం ఉంటుందని సంతోష్ అయ్యర్ వెల్లడించారు.

## వచ్చే ఐదేళ్లలో టాటా మోటార్స్ నుంచి 5 ఈవీలు




ప్రముఖ దేశీయ వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ ఎలక్ట్రిక్ వాహనాల(ఈవీ) విభాగంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈవీ విభాగాన్ని మరింత విస్తరించాలని భావిస్తున్నట్టు తాజాగా ఓ ప్రకటనలో తెలిపింది. దీనికోసం 2030 నాటికి కొత్తగా ఐదు ఈవీ మోడళ్లను మార్కెట్లోకి తీసుకొచ్చే ప్రణాళిక సిద్ధంగా ఉందని తెలిపింది. వీటిలో ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ప్రీమియం అవిన్య మోడల్ కూడా ఉంది. దీని ద్వారా దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈవీ ప్యాసింజర్ వాహన విభాగంలో స్థిరంగా 45-50 శాతం వాటాను దక్కించుకోవాలని కంపెనీ భావిస్తోంది. 2029-2030 మధ్య కాలంలో ఈవీ వ్యాపారంలోకి రూ. 16,000-18,000 కోట్ల పెట్టుబడులు పెడతామని, కొత్త మోడళ్లతో పాటు దేశవ్యాప్తంగా 10 లక్షలకు పైగా ఛార్జింగ్ పాయింట్ల ఏర్పాటు కోసం మౌలిక సదుపాయాలను పెంచుతామని కంపెనీ స్పష్టం చేసింది. ఇప్పటికే తాము దేశీయ ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహన మార్కెట్లో ఆధిపత్యం కొనసాగిస్తున్నాం. ఈ విభాగంలోని మొత్తం అమ్మకాల్లో దాదాపు మూడింట రెండు వంతులు అంటే దాదాపు 66 శాతం వాటాతో కొనసాగుతున్నాయి. ఇతర కంపెనీలతో పోటీ పెరుగుతున్నప్పటికీ, అనుకున్న సమయానికి స్థిరమైన 50 శాతం వరకు వాటాను కొనసాగించగలమని టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ శైలేష్ చంద్ర అన్నారు.

# వచ్చే ఐదేళ్లలో ఐదు రెట్ల వృద్ధి లక్ష్యం






నీటి నిర్వహణ, ఇండస్ట్రియల్ పార్కులు, అర్బన్ సొల్యూషన్స్ రంగాల్లో వ్యాపారాలను నిర్వహిస్తోన్న రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తన కార్యకలాపాలను మరింత బలోపేతం చేస్తోన్నట్లు ప్రకటించింది. ఇటీవల అప్పురహిత సంస్థగా మార్చినట్లు వెల్లడించింది. వచ్చే ఐదేళ్లలో రెవెన్యూలో ఐదు రెట్ల వృద్ధిని లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపింది. హైదరాబాద్‌లో రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) సునీల్ నాయర్, చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ (సిఎఫ్ఒ) శ్రవంత్ రాయపూడితో కలిసి మీడియాతో మాట్లాడారు. 2025 ముగింపు నాటికి తమ కార్యకలాపాలను మరింత పటిష్టం చేసుకోవడానికి వీలుగా అప్పురహిత కంపెనీగా మార్చామన్నారు. గత ఐదేళ్లుగా చేపట్టిన పునర్నిర్మాణ ప్రక్రియ ముగిసిందని.. ప్రస్తుతం స్టాండ్‌లోన్ స్థాయిలో ఎటువంటి టర్మ్ అప్పులు లేవన్నారు. కేవలం పూర్తి చేసిన ఒక ప్రాజెక్టుకు సంబంధించి రూ.160 కోట్ల రుణం మాత్రమే ఉందన్నారు. ప్రస్తుతం కంపెనీ రెవెన్యూ రూ.2వేల కోట్ల పైగా ఉందన్నారు. ప్రతీ ఏడాది సగటున 25-30 శాతం వృద్ధితో వచ్చే ఐదేళ్లలో ఐదు రెట్ల వృద్ధితో 1 బిలియన్ డాలర్ల (దాదాపు రూ9వేల కోట్లు) రెవెన్యూ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అంతర్జాతీయంగా ముఖ్యంగా ఒమన్, సౌదీ ఇతర మిడిల్ ఈస్ట్ దేశాల్లోని ఇండస్ట్రియల్ పార్కులు, నీటి ప్రాజెక్టులపై దృష్టి కేంద్రీకరించామన్నారు. మహారాష్ట్రలో లైఫ్ సైన్సెస్ సహా మరో పెద్ద ఇండస్ట్రియల్ పార్కులను నిర్మించడానికి ప్రాథమిక ఒప్పందాలను కుదుర్చుకుందన్నారు. ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రా, వాటర్, అర్బన్ సొల్యూషన్స్ రంగాల్లో వస్తున్న అవకాశాలను అందుకోవడానికి తాము సిద్దంగా ఉన్నామని సునీల్ నాయర్ పేర్కొన్నారు. తాము రూ.2,085 కోట్ల కొత్త ఆర్డర్లను సాధించడం ద్వారా ఆర్డర్ బుక్ రూ.9,000 కోట్లకు పైగా పెరిగిందని శ్రవంత్ రాయపుడి తెలిపారు. అదనంగా సుమారు రూ.3,000 కోట్ల విలువైన ప్రాజెక్టుల కోసం కంపెనీ అత్యల్ప ధరను కోట్ చేసిన బిడ్డర్‌గా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు.

## ద్రవ్యోల్బణ డేటా కోసం ఈ-కామర్స్, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల నుంచి వివరాల సేకరణ



వినియోగదారుల ధరల సూచిక (సీపీఐ) డేటా విశ్వసనీయత, ఖచ్చితత్వం, నాణ్యతను మరింత మెరుగుపరిచే ప్రయత్నంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుంది. రిటైల్ ద్రవ్యోల్బణాన్ని లెక్కించడానికి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లతో పాటు ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లను కూడా సమీక్షించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆన్‌లైన్ షాపింగ్ వెబ్‌సైట్‌లు, ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల నుంచి ధరలతో పాటు, రిటైల్ స్టోర్ల నుంచి ధరల సమాచారం చేర్చడం ద్వారా రిటైల్ ద్రవ్యోల్బణం లెక్కింపును మెరుగుపరచాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇదే సమయంలో గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ(మోస్పీ) ద్రవ్యోల్బణం (సీపీఐ), పారిశ్రామికోత్పత్తి (ఐఐపీ), దేశ స్థూల జాతియోత్పత్తి (జీడీపీ) లను లెక్కించడానికి ఉపయోగించే బేస్ సంవత్సరాలను కూడా మార్చాలని భావిస్తోంది. 2024ని బేస్ ఇయర్‌గా ఉన్న కొత్త ద్రవ్యోల్బణ సూచీ 2026, ఫిబ్రవరిలో విడుదల చేయనున్నారు. అయితే సవరించిన సంవత్సరాల ఆధారంగా కొత్త జీడీపీ, పారిశ్రామిక డేటా 2026 తరువాత విడుదల అవుతాయి. మెరుగైన డేటా కోసం ప్రభుత్వం విమాన టిక్కెట్లు, మొబైల్ సేవలు, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల వంటి వాటి కోసం ఆన్‌లైన్ వెబ్‌సైట్‌ల నుంచి, ఇంధన ధరలు, రైల్వే ఛార్జీలు, పోస్టల్ ఛార్జీల కోసం ప్రభుత్వ విభాగాల నుంచి ధరలను సేకరిస్తుంది. 12 పెద్ద నగరాల్లో ఆన్‌లైన్ ధరల డేటాను సేకరించనుండగా, పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా వివరాలు సేకరిస్తారు.

## విజయ్ మాల్యా లొంగిపోతేనే పిటిషన్లు పరిశీలిస్తాం



భారత న్యాయవ్యవస్థకు లొంగిపోయే వరకు, విజయ్ మాల్యా పిటిషన్లను పరిశీలించేది లేదని బాంబే హైకోర్టు స్పష్టం చేసింది. 'పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థుల (ఎఫ్ఈఓ) చట్టానికి' వ్యతిరేకంగా వ్యాపారవేత్త విజయ్ మాల్యా దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఆయన లొంగిపోయే వరకు, కోర్టు సదరు పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రశేఖర్, న్యాయమూర్తి జస్టిస్ గౌతమ్ అంఖద్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది. మాల్యా భారతదేశానికి ఎప్పుడు తిరిగి రావాలని యోచిస్తున్నారని ప్రశ్నించింది. 2016 నుంచి యూకేలో నివసిస్తున్న మాల్యా, హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేశారు. ఇందులో ఒకటి తనను పారిపోయిన ఆర్థిక నేరస్థుడిగా ప్రకటించిన ఉత్తర్వులను సవాలు చేశారు. 2018 ఎఫ్ఈఓ చట్టం రాజ్యాంగ చెల్లుబాటును ప్రశ్నిస్తూ మరొక పిటిషన్ దాఖలు చేశారు. ఈ రెండు పిటిషన్లను విచారించాలంటే, మాల్యా ముందుగా భారత న్యాయవ్యవస్థ పరిధిలోకి రావాలని ఆయన న్యాయవాది అమిత్ దేశాయ్‌కు కోర్టు సూచించింది. పారిపోయిన ఆర్థిక నేరస్థుడు, మన దేశ కోర్టుల పరిధిలోకి రాకుండానే, ఎఫ్ఈఓ చట్టాన్ని వ్యతిరేకిస్తూ వేసిన పిటిషన్‌ను అనుమతించకూడదని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోరారు.

# చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ



దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరో చరిత్ర సృష్టించాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో అత్యంత వేగంగా 16000 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా నిలిచాడు. విరాట్ 10, 11, 12, 13, 14, 15 వేల పరుగులను కూడా అత్యంత వేగంగా పూర్తి చేసిన ఆటగాడిగా రికార్డుల్లో ఉన్నాడు. విరాట్ 16000 పరుగుల అత్యంత అరుదైన మైలురాయిని కేవలం 343 మ్యాచ్‌ల్లో తాకాడు. విరాట్‌కు ముందు భారత్ తరఫున సచిన్ మాత్రమే ఈ మైలురాయిని అధిగమించాడు. సచిన్ 551 మ్యాచ్‌ల్లో 21999 పరుగులు చేసి, లిస్ట్-ఏ క్రికెట్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో ఇంగ్లండ్ ఆటగాళ్లు గ్రహం గూచ్ (22211), గ్రేమ్ హిక్ (22059) మొదటి రెండు స్థానాల్లో ఉన్నారు. ఈ జాబితాలో విరాట్ తొమ్మిదో స్థానంలో నిలిచాడు. విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో విరాట్ 16000 పరుగుల మైలురాయిని తాకాడు. ఈ మ్యాచ్‌లో తొలి పరుగు పూర్తి చేయగానే విరాట్ ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో విరాట్ సెంచరీ కూడా చేశాడు. ఆంధ్ర నిర్దేశించిన 299 పరుగుల లక్ష్య ఛేదనలో 85 బంతులు ఎదుర్కొని 11 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 107 పరుగులతో ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తున్నాడు. ఈ మ్యాచ్‌లో విరాట్ జట్టు ఢిల్లీ గెలవాలంటే ఇంకా 79 పరుగులు చేయాలి. విరాట్‌తో పాటు నితీశ్ రాణా (37) క్రీజ్‌లో ఉన్నాడు. 27.4 ఓవర్ల తర్వాత ఢిల్లీ స్కోర్ 220/2గా ఉంది. అంతకుముందు ఢిల్లీ ఇన్నింగ్స్‌లో ప్రియాంశ్ ఆర్య సుడిగాలి ఇన్నింగ్స్ ఆడాడు. ప్రియాంశ్ కేవలం 44 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 74 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆంధ్ర తరఫున రికీ భుయ్ (122) సెంచరీ చేశాడు. ఆ జట్టు కెప్టెన్ నితీశ్ కుమార్ రెడ్డి 23 పరుగులకు ఔటయ్యాడు. ఢిల్లీ బౌలర్లలో సిమర్‌జీత్ సింగ్ 5 వికెట్లతో సత్తా చాటాడు.

# 15 సిక్సర్లు, 16 ఫోర్లతో 190 రన్స్..
# వైభవ్ సూర్యవంశీ సెన్సేషనల్ సెంచరీ



**రాంచీ :** వైభవ్ సూర్యవంశీ మళ్లీ చెలరేగాడు. సిక్సర్లు, ఫోర్లతో ఊచకోత కోశాడు. విజయ్ హజారే టోర్నీలో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌తో జరుగుతున్న వన్డేల్లో సెన్సేషనల్ సెంచరీ కొట్టేశాడు. ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డ బీహారీ యువ కెరటం.. కేవలం 84 బంతుల్లో 190 రన్స్ చేసి ఔటయ్యాడు. తాజాగా ముగిసిన అండర్19 ఆసియాకప్‌లోనూ సెంచరీతో హోరెత్తించిన వైభవ్.. ఇవాళ రాంచీలో జరుగుతున్న మ్యాచ్‌లో దుమ్మురేశాడు. సూర్యవంశీ ఇన్నింగ్స్‌లో 15 సిక్సర్లు, 16 బౌండరీలు ఉన్నాయి. 226 స్ట్రయిక్ రేట్‌తో వైభవ్ తన పవర్ హిట్టింగ్ ప్రదర్శించాడు. టాస్ గెలిచిన బీహార్ జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నది. ఫస్ట్ వికెట్‌కు వైభవ్, మంగళ్ ఇద్దరూ కలిసి 158 రన్స్ జోడించారు. ఆ తర్వాత జట్టు స్కోరు 261 రన్స్ వద్ద ఉన్న సమయంలో వైభవ్ వ్యక్తిగతంగా 190 రన్స్ చేసి నిష్క్రమించాడు. 14 ఏళ్ల సూర్యవంశీ బ్యాటింగ్ రికార్డులను తిరగరాశాడు. లిస్టు ఏ మ్యాచుల్లో సెంచరీ చేసిన యువ బ్యాటర్‌గా రికార్డు క్రియేట్ చేశాడతను. వన్డే క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 150 రన్స్ చేసిన క్రికెటర్‌గా నిలిచాడు. వన్డేల్లో డబుల్ సెంచరీ చేసే అవకాశాన్ని తృటిలో చేజార్చుకున్నాడు. తొలి బంతి నుంచే హిట్టింగ్ చేసిన సూర్యవంశీ కేవలం 36 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. ఆ తర్వాత 54 బంతుల్లో అతను 150 రన్స్ మార్క్ క్రాస్ చేశాడు. తాజా సమాచారం ప్రకారం బీహార్ 29 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 272 రన్స్ చేసింది.

# స్పోర్ట్స్

## రోహిత్ శర్మ మెరుపు శతకం



విజయ్ హజారే ట్రోఫీ 2025-26 ప్రారంభమైన తొలి రోజే సెంచరీల మోత మోగుతుంది. తొలుత యువ చిచ్చరపిడుగు, ఆతర్వాత పాకెట్ డైనమైట్ ఇషాన్ కిషన్.. తాజాగా హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ విధ్వంసకర శతకాలు బాదారు. సిక్కింతో జరుగుతున్న మ్యాచ్‌లో రోహిత్ కేవలం 61 బంతుల్లోనే 8 ఫోర్లు, 8 సిక్సర్ల సాయంతో సెంచరీ పూర్తి చేసి ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తున్నాడు. 91 బంతుల్లో 150 పరుగుల మార్కును కూడా దాటాడు. విజయ్ హజారే ట్రోఫీలో రోహిత్ 17 ఏళ్ల తర్వాత సాధించిన శతకం ఇది. సిక్కిం నిర్దేశించిన 237 పరుగుల లక్ష్య ఛేదనలో రోహిత్ ఈ సూపర్ ప్రదర్శన చేశాడు. టీ20, టెస్ట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ ఇటీవల ఆస్ట్రేలియా, సౌతాఫ్రికాపై కూడా పరుగుల వరద పారించాడు. ఆసీస్‌పై సెంచరీ, హాఫ్ సెంచరీ.. ఆతర్వాత సౌతాఫ్రికాపై రెండు హాఫ్ సెంచరీలు చేసి, 38 ఏళ్ల లేటు వయసులోనూ శభాష్ అనిపించుకున్నాడు. సిక్కింతో మ్యాచ్ విషయానికొస్తే.. రోహిత్ శతక్కొట్టుడుతో ముంబై విజయానికి చేరువగా ఉంది. 29.1 ఓవర్ల తర్వాత ఆ జట్టు వికెట్ నష్టానికి 226 పరుగులు చేసి, లక్ష్యానికి 11 పరుగుల దూరంలో ఉంది. రోహిత్ 93 బంతుల్లో 18 ఫోర్లు, 9 సిక్సర్ల సాయంతో 155 పరుగులు చేసి క్రీజ్‌లో ఉన్నాడు. అతనికి జతగా ముషీర్ ఖాన్ (25) ఉన్నాడు.

## నా బిడ్డ ఎవరో తెలుసా..?
## మైసా గ్లింప్స్‌లో అదరగొట్టేసిన రష్మిక




ఈ ఏడాది బాక్సాఫీస్‌ను రప్ప రప్పా ఆడించేసింది రష్మిక మందన్నా.. తను హీరోయిన్‌గా నటించిన ఛావా, థామా, కుబేర, ద గర్ల్‌ఫ్రెండ్ చిత్రాలు వందల కోట్లు రాబట్టాయి. ప్రస్తుతం ఈ బ్యూటీ మైసా అనే లేడీ ఓరియంటెడ్ ఫిలిం చేస్తోంది. బుధవారం (డిసెంబర్ 24న) ఈ సినిమా నుంచి ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. "నా బిడ్డ సచ్చిందన్నారు. కానీ మట్టే వణికిపోయింది.. నా బిడ్డ రక్తాన్ని దాసలేక, గాలే ఆగిపోయింది.. దాని ఊపిరి మోయలేక, అగ్గే బూడిదైంది.. మండుతున్న నా బిడ్డని సూడలేక.." అన్న సంభాషణతో వీడియో మొదలైంది. నా బిడ్డను సంపలేక సావే సచ్చిపోయింది.. నా బిడ్డ ఎవరో తెలుసా.. అంటూ రష్మికను పవరల్‌ఫుల్ లేడీ వారియర్‌గా చూపించారు. రవీంద్ర పుల్లె దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అన్‌ఫార్ములా ఫిలింస్ నిర్మిస్తోంది. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ 2026లో విడుదల కానుంది.

## నా బిడ్డ ఎవరో తెలుసా?
## మైసా గ్లింప్స్‌లో అదరగొట్టేసిన రష్మిక




ఈ ఏడాది బాక్సాఫీస్‌ను రప్ప రప్పా ఆడించేసింది రష్మిక మందన్నా.. తను హీరోయిన్‌గా నటించిన ఛావా, థామా, కుబేర, ద గర్ల్‌ఫ్రెండ్ చిత్రాలు వందల కోట్లు రాబట్టాయి. ప్రస్తుతం ఈ బ్యూటీ మైసా అనే లేడీ ఓరియంటెడ్ ఫిలిం చేస్తోంది. బుధవారం (డిసెంబర్ 24న) ఈ సినిమా నుంచి ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. "నా బిడ్డ సచ్చిందన్నారు. కానీ మట్టే వణికిపోయింది.. నా బిడ్డ రక్తాన్ని దాసలేక, గాలే ఆగిపోయింది.. దాని ఊపిరి మోయలేక, అగ్గే బూడిదైంది.. మండుతున్న నా బిడ్డని సూడలేక.." అన్న సంభాషణతో వీడియో మొదలైంది. నా బిడ్డను సంపలేక సావే సచ్చిపోయింది.. నా బిడ్డ ఎవరో తెలుసా.. అంటూ రష్మికను పవరల్‌ఫుల్ లేడీ వారియర్‌గా చూపించారు. రవీంద్ర పుల్లె దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అన్‌ఫార్ములా ఫిలింస్ నిర్మిస్తోంది. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ 2026లో విడుదల కానుంది.




## దండోరా' సెన్సార్ రిపోర్ట్.. బూతు పదంతో సహా 15 మార్పులు!

రవికృష్ణ, నవదీప్, నందు, మనికా చిక్కాల, బింధు మాధవి, రాధ్య, అదితీ భావరాజు, శివాజీ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించిన ఈ చిత్రం గురువారం విడుదల కానుంది. తాజాగా ఈ మూవీ సెన్సార్ పూర్తి చేసుకుంది. సినిమా చూసిన సెన్సార్ సభ్యులు ఓ బూతు పదంతో సహా మొత్తంగా 15 మార్పులు సూచిస్తూ యూ/ఏ సర్టిఫికేట్ జారీ చేశారు. 2.16 గంటల నిడివితో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఇందులో వాడిన కొన్ని బూతు పదాలను కచ్చితంగా తొలగించాలని ఆదేశించారు. అలాగే సినిమా ప్రారంభంలో వాయిస్ ఓవర్‌తో ఇందులోని పాత్రలు కల్పితనమి పేర్కొనాలని సెన్సార్ బోర్డ్ సూచించింది. కొన్ని సన్నివేశాలను బ్లర్ చేయాలని ఆదేశించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌తో ఈ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. రిలీజ్‌కు ముందే బిజినెస్‌ను పూర్తి చేసుకోవటం విశేషం. చిత్రాన్ని నైజాంలో మైత్రీ మూవీస్ సంస్థ రిలీజ్ చేస్తుంటే.. ఆంధ్ర, సీడెడ్, కర్ణాటక ఏరియాల్లో ప్రైమ్ షో రిలీజ్ చేస్తోంది. ఓవర్సీస్‌లో 200కు పైగా థియేటర్స్‌లో సినిమాను అథర్వణ భద్రకాళి పిక్చర్స్ గ్రాండ్ రిలీజ్ చేస్తోంది. ఓవర్సీస్‌లో అయితే నిన్ననే(డిసెంబర్ 23) ప్రీమియర్స్ పడ్డాయి.




## జపాన్‌లో 'యానిమల్' సినిమా

జపాన్‌లో ఇండియన్ సినిమాలు సత్తా చాటుతున్నాయి. ఇప్పటికే బాహుబలి మొదలుకొని కల్కి , ఆర్‌ఆర్‌ఆర్, దేవర వరకూ జపాన్‌లో విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకొన్నాయి. ఈ క్రమంలోనే తాజాగా 'యానిమల్' సినిమా విడుదల కానుంది. 2023లో విడుదలైన ఈ మూవీ ఇండియాన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. టాలీవుడ్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన ఈ చిత్రంలో రణబీర్ కపూర్, రష్మిక నటించారు. సందీప్ రెడ్డి మునుపటి దర్శకత్వం వహించిన కబీర్ సింగ్ మాదిరిగానే, 'యానిమల్' మూవీపై కూడా విమర్శలు వచ్చాయి. అయితే, ప్రేక్షకుల నుండి ఆదరణ లభించింది. ఆ ఏడాదలో అత్యంత చర్చనీయాంశమైన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. ఇప్పుడు జపాన్ సినిమా మార్కెట్‌ను యానిమల్ టార్గెట్ చేస్తుంది. 2026 ఫిబ్రవరి 13న ఈ మూవీ విడుదల కానున్నట్లు టీ-సీరిస్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. బాక్సాఫీస్ కలెక్షన్స్ ట్రేడ్ విశ్లేషకుడు తరణ్ ఆదర్శ్ కూడా తన సోషల్ మీడియాలో ఈ ప్రకటనను పంచుకున్నారు. యానిమల్ జపాన్‌కు చేరుకుందంటూ పేర్కొన్నారు.



## విక్రాంత్ , చాందినీ చౌదరి సంతాన ప్రాప్తిరస్తు..
## రెండు ఓటీటీల్లోనూ సూపర్ రెస్పాన్స్..!

విక్రాంత్ చాందినీ చౌదరి కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం 'సంతాన ప్రాప్తిరస్తు'.సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రం నవంబర్ 14న రిలీజై మంచి రెస్పాన్స్ రాబట్టుకుంది. రీసెంట్‌గా డిసెంబర్ 19 నుంచి ఈ మూవీ అమెజాన్ ప్రైమ్ వీడియో,జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. కాగా ఓటీటీలో కూడా అదిరిపోయే రెస్పాన్స్ వస్తోంది. జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతున్న తెలుగు సినిమాల్లో నవంబర్ 1 ర్యాంకింగ్‌లో నిలిచినట్టు మేకర్స్ ప్రకటించారు. అంతేకాదు అమెజాన్ ప్రైం వీడియో ఇండియాలో టాప్ 10లో నిలిచింది. కథ, సంగీతం, నటీనటుల పర్‌ఫార్మెన్స్‌కు పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందడమే కాకుండా సోషల్ మీడియాలో కూడా సూపర్ బజ్ నడుస్తోంది. ఈ చిత్రంలో తరుణ్ భాస్కర్, అభినవ్ గోమఠం, వెన్నెల కిషోర్, మురళీ ధర్ గౌడ్ కీలక పాత్రల్లో నటించారు. చైతన్య (విక్రాంత్) ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. అతడు ఓ ఎగ్జామ్ సెంటర్ లో కల్యాణి (చాందిని చౌదరి)ని చూసి ప్రేమలో పడతాడు. వీరి ప్రేమను కళ్యాణి తండ్రి ఒప్పుకోకపోవడంతో ఇద్దరూ పారిపోయి పెళ్లి చేసుకుంటారు. త్వరగా ఓ బిడ్డను కనేస్తే సమస్యలన్నీ పరిష్కారమవుతాయని భావించి చైతన్య ఓ సంతాన సాఫల్య కేంద్రాన్ని ఆశ్రయిస్తాడు. అయితే పరీక్షలు చేయించుకోగా చైతన్యకు ఓ సమస్య ఉందని తేలుతుంది. ఆ తర్వాత ఏం జరిగింది.. ఇంతకీ ఇద్దరికీ పిల్లలు పుట్టారా.. లేదా అనే నేపథ్యంలో సాగే కథ అందరినీ ఇంప్రెస్ చేస్తూ సాగుతుంది.



## ప్రభాస్ రాజాసాబ్‌కు లాంగ్ రన్‌టైం ఫిక్స్..
## మరి ప్రేక్షకులు రిసీవ్ చేసుకుంటారా..?

టాలీవుడ్ డైరెక్టర్ మారుతి-గ్లోబల్ స్టార్ ప్రభాస్ కాంబోలో వస్తోన్న చిత్రం రాజాసాబ్ హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్ ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్, రిద్దికుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ఎస్ థమన్ మ్యూజికల్ ఆల్బమ్ నుంచి మరో సాంగ్ వస్తోంది. కాగా ఇప్పుడు రాజాసాబ్ రన్‌టైం టాపిక్ ఆసక్తికరంగా మారింది. కొన్ని సినిమాలకు కథానుగుణంగా లాంగ్ రన్ టైం ఫిక్స్ చేస్తారని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇటీవలి కాలంలో వచ్చిన పుష్ప 2, అవతార్ ౫, ధురంధర్ సినిమాలు ఈ కేటగిరీలోకే వస్తాయి. ఈ సినిమాలు ౫ గంటల 20 నిమిషాలు అంతకంటే ఎక్కువ రన్‌టైంతో ఉన్నాయి. ఇదే లైన్‌లో ప్రభాస్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ రాజాసాబ్ ఉండబోతుందన్న వార్త ఒకటి ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. రాజాసాబ్ మేకర్స్ లాంగ్ రన్‌టైంకే ఎక్కువ ఆసక్తి చూపించారని ఇన్‌సైడ్ టాక్. ఫిలింనగర్ సర్కిల్ కథనాల ప్రకారం రాజాసాబ్ రన్ టైం 3 గంటలు ఉందట. మారుతి టీం టైటిల్స్,క్రెడిట్స్‌తో కలిపి ఈ రన్‌టైం ఫిక్స్ చేసినట్టు టాక్. అంటే మరీ సాగదీసిన ఫీలింగ్ అనిపించదని.. ఇంతకంటే ఎక్కువ రన్‌టైం ఉన్న సినిమాలను చూస్తే అర్థమవుతోంది. రన్ టైం విషయంలో యాక్షన్ ప్యాక్‌డ్ సినిమాల ట్రెండ్‌తో పోలిస్తే రాజాసాబ్ హార్రర్ కామెడీ కావడం.. గ్లామరస్ కోటెంట్‌తోపాటు రొమాన్స్, సాంగ్స్, కామెడీ ఎలిమెంట్స్‌తో ఉండే రన్‌టైంను సంక్రాంతి సీజన్‌కు ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారనడంలో ఎలాంటి సందేహం లేదని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే షేర్ చేసిన రాజాసాబ్ పోస్టర్లు, టీజర్లు, ట్రైలర్స్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. రాజాసాబ్ గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ నయా లుక్‌లో కనిపిస్తూ అభిమానులు, మూవీ లవర్స్‌కు విజువల్ ట్రీట్ ఇస్తున్నాడు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. రాజాసాబ్‌లో సంజయ్ దత్ సంజూబాబా పాత్రలో కనిపించబోతున్నాడు.

Printed, Published, Owned by & Editor: MEDE SHANTHI KUMAR, Printed at SPOORTHI PRINTERS, Published From SPOORTHI PUBLICATIONS,
# : 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Telangana - 508001, # : F-7, Cherukuri Mini Towers, Road No.4, Jadges colony, Vanasthalipuram, Hyderabad-500070.
epaper.dharmaganta.com, www.dharmaganta.com, dharmagantasp@gmail.com, +919440994108, +919885826108, +919440828108